జర్నలిస్టులు కావలెను
ప్రజా సమస్యలను పరిష్కరించే లక్ష్యంగా ఉన్నత ఆశయాలతో ముందుకు సాగుతున్న గౌతమ్ టీవి ఛానల్‌లో పనిచేయుటకు రిపోర్టర్స్ & జిల్లా ఇన్‌చార్జిలు కావలెను.
జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను.
Ph : 9849440951, 9848929186

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

www.gauthamnews.com | Email ID: gauthamnews@gmail.com | ఎడిటర్ : భీముడు నాయక్ | శుక్రవారం, మార్చి 19 2024

## తెలంగాణలో మెగా డిఎస్సీ
# నోటిఫికేషన్

### - ప్రకనను విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి - 11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు - మార్చి 4నుంచి ఎప్రిల్ 2 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి29:** నిరుద్యోగులకు తీపి కబురు అందింది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న వారికి తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. డీఎస్సీ నోటిఫికేషన్ ను సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో విడుదల చేశారు. 11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో స్కూల్ అసిస్టెంట్ 2,629, భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీలు 796 పోస్టులు ఉన్నాయి. గతంలో అప్లై చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వాళ్లు మాత్రం రూ.1000 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మార్చి 4వ తేదీ నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు అన్ లైన్ లో స్వీకరిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 చోట్ల ఆన్ లైన్ లో డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష తేదీలను త్వరలో ప్రభుత్వం ప్రకటించనుంది. అభ్యర్థుల వయోపరిమితిని 18 ఏళ్ల నుంచి 46గా నిర్ధారించారు. కాగా గతేడాది సెప్టెంబరు 6న 5 వేల 89 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటనను ఫిబ్రవరి 28 బుధవారం రాత్రి రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా పోస్టులను అదనంగా పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది. వీటిల్లో గత కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన 5,089 పోస్టులు కూడా ఉన్నాయి. ఈ పోస్టులకు అదనంగా 4,957 టీచర్ పోస్టులు, మరో 1, 016 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు కలిపి మొత్తం 11, 062 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీచేసింది. డీఎస్ డీఎస్సీ-2024 ఆన్‌లైన్ దరఖాస్తు పక్రియ మార్చి 4 నుంచి ప్రారంభంకానుంది. ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థులు దరఖాస్తు ఫీజు కింద రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచిన నేపథ్యంలో 46 సంవత్సరాల వయసు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే పరీక్షల తేదీలను ప్రభుత్వం ఇంకా వెల్లడించలేదు. త్వరలోనే తెలియజేస్తామని ప్రకటించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. గతేడాది సెప్టెంబరు 6న 5,089 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటన రద్దుకు ప్రభుత్వం ఫిబ్రవరి 28న రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. పాతపోస్టులకు కొత్తగా ఖాళీలను జతచేస్తూ తాజాగా కొత్త నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.




అయితే పాత దరఖాస్తులు చెల్లుబాటులో ఉంటాయని.. కొత్త డీఎస్సీకి వాటిని పరిగణనలోనికి తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇప్పటిచే ప్రకటించారు. అంటే పాత అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు.గతేడాది విడుదల చేసిన డీఎస్సీకి 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించారు. గత దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొనేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. అప్పట్లో దరఖాస్తు చేసుకున్న వారు తాజాగా మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. మే నెలలో డీఎస్సీ రాత పరీక్షలను కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించే అవకాశం ఉన్నది.

## గ్యాస్ సబ్సిడీ అర్హులకు చేరేది
# రూ.415
### లెక్కలు తీస్తున్న పౌరసరఫరాల శాఖ

**హైదరాబాద్,ఫిబ్రవరి29:** సబ్సిడీ గ్యాస్ పథకానికి అర్హుల జాబితా రూపొందించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ.. ఏడాదికి ఎవరికి ఎన్ని సిలిండర్లు ఇవ్వాలన్న దానిపై లెక్కలు సిద్ధం చేసింది. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి అర్హులైన వారి మూడేళ్ల వినియోగాన్ని పరిగణనలోకి తీసుకుంది. ఈ మేరకు ఏటా ఇవ్వాల్సిన గరిష్ట సిలిండర్ల సంఖ్య ఎనిమిదిగా తేల్చింది. ఈ పథకానికి తొలుత 39.78 లక్షల మందిని అర్హులుగా తేల్చగా.. తర్వాత ఆ సంఖ్య 39.50 లక్షలకు తగ్గింది. ఇది మరింత తగ్గవచ్చని అధికార వర్గాల సమాచారం. అర్హులైన వారిలో దాదాపు 9.10 లక్షల మంది అత్యధికంగా ఏటా 8 గ్యాస్ సిలిండర్లు చొప్పున వినియోగిస్తారని అధికారులు లెక్కలు తేల్చారు. దీంతో ఈ పథకం కింద సబ్సిడీపై ఇవ్వబోయే సిలిండర్ల సంఖ్య ఏడాదికి ఎనిమిదిగా నిర్ధారించారు. మొత్తంగా ప్రభుత్వం భరించాల్సిన సబ్సిడీ నెలకు రూ.71.27 కోట్లు, ఏడాదికి రూ.855.2 కోట్లుగా తేలింది. రాష్ట్ర ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకానికి ఈ నెల 27న జీవో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఉజ్వల కనెక్షన్ వినియోగదారులకు రూ.38.57 కోట్లు, సాధారణ గ్యాస్ కనెక్షన్ దారులకు రూ.816.65 కోట్లు అవుతుందని అంచనా వేశారు. రాష్ట్రంలో 11.58 లక్షల మంది ఉజ్వల గ్యాస్ కనెక్షన్ దారులు ఉన్నా.. సబ్సిడీ సిలిండర్ కోసం 5.89 లక్షల మంది మాత్రమే అప్లై చేసుకున్నారు. అయితే, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పై కేంద్రం ప్రతి సిలిండర్ కు రూ.340 సబ్సిడీ ఇస్తుండడంతో వీటిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.155 చొప్పున రాయితీ ఇస్తే సరిపోతుంది. కాగా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మూడేళ్ల గ్యాస్ వాడకం లెక్కలు తీయగా.. కొందరు అతి తక్కువ గ్యాస్ వినియోగిస్తుంటే మరికొందరు అసలు గ్యాస్ వాడడం లేదని తేలింది.



## శభాష్ పోలీస్
# వీరులారా..
### యువరైతు ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్



**కరీంనగర్,ఫిబ్రవరి29:** ఓ కానిస్టేబుల్ సాహస కృత్యం వ్యక్తి ప్రాణాలు నిలిపింది. దీంతో ఇప్పుడు ఆ కానిస్టేబుల్‌ను అంతా అభినందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ఇంటిలో జరిగిన చిన్న గొడవ కారణంగా మనస్థాపానికి గురయ్యారు ఒక యువకుడు. దీంతో తన పొలంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. ఆతనిని గమనించిన పోలీస్ కానిస్టేబుల్ భుజాలపై ఎత్తుకొని పొలాల గట్ల పై నుండి రెండు కిలోమీటర్ల మేర పరుగెత్తుకుంటూ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. వెంటనే చికిత్స అందించడంతో ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడగలిగాడు.ఈ సంఘటన కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో చోటు చేసుకుంది.కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన కుర్ర సురేష్ అనే వ్యక్తి ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవపడి పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. చుట్టుపక్కల వారు గమనించి 100 కు సమాచారం ఇవ్వడంతో బ్లూ కోట్స్ కానిస్టేబుల్ జైపాల్, హోమ్ గార్డ్ కిన్నెర సంపత్ సంఘటన స్థలానికి పది నిమిషాల్లో చేరుకున్నారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడాలనే తపనతో ఏమాత్రం ఆలోచించకుండా సురేష్‌ని కానిస్టేబుల్ జైపాల్ భుజాన ఎత్తుకొని పొలం గట్ల మధ్యనుండి సుమారు రెండు కిలోమీటర్ల మేర పరిగెత్తి గ్రామంలోకి తీసుకొచ్చాడు.

## మల్కాజిగిరిలో
# తేల్చుకుందాం సిద్ధమా?

**ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేస్తా**
**సీఎం పదవికి రాజీనామా చేసి**
**ఎంపీగా పోటీకి రా..!**

### రేవంత్‌కు కేటీఆర్ సవాల్




**హైదరాబాద్,ఫిబ్రవరి29:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవేళ్ల సభలో చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జనజాతర పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసగించిన రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటైనా గెలిచి చూపించాలంటూ కేటీఆర్‌కు ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా రేవంత్ ఘాటుగా మాట్లాడారు. దీంతో ఈ వ్యాఖ్యలపై తాజాగా కేటీఆర్ కౌంటర్ అటాక్ ఇచ్చారు. మల్కాజిగిరి పార్లిమెంట్ స్థానంలో పోటీ చేద్దామంటూ రివర్స్ ఛాలెంజ్ చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేస్తానని, రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేసి ఎంపీగా పోటీకి రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ఇక మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడిన కేటీఆర్.. శుక్రవారం మేడిగడ్డ, అన్నారం వెళ్తున్నామని, అన్నారంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఉంటుందని చెప్పారు. హరీష్ రావు, కడియం శ్రీహరి ప్రజంటేషన్ ఇస్తారని కేటీఆర్ తెలిపారు. తమతో పాటు ఇరిగేషన్ నిపుణులు కూడా వస్తారని చెప్పుకొచ్చారు. లీకేజీలు, డ్యామేజీలు కొత్తేమీ కాదని కేటీఆర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 83 రోజుల్లో తమపై ఆరోపణలు, శ్వేత పత్రాలు తప్ప ఏం చేశారని కేటీఆర్ ప్రశ్నించారు. %చీణూూ% వాళ్లు డ్యామ్ లోకి దిగకుండానే రిపోర్ట్ ఇచ్చారన్న కేటీఆర్, వాళ్లది పొలిటికల్ ప్రేరేపిత రిపోర్ట్ అని ఆరోపించారు. మీరు తప్పుకోండి మేము నీళ్లిచ్చి చూపెడతామని హరీస్ రావు చెప్పిన మాటలను కేటీఆర్ గుర్తు చేశారు. మీకు చేతకాకపోతే తప్పుకోండి. మేము చేసి చూపిస్తామని కేటీఆర్ సవాల్ విసిరారు.

## ఇద్దరు పిల్లల
# నిబంధన సబబే
### ప్రభుత్వ నియామకాల్లో సుప్రీం కీలక తీర్పు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి29:** ప్రభుత్వ ఉద్యోగాల కోసం రాజస్థాన్ ప్రభుత్వం విధించిన ఇద్దరు పిల్లల అర్హత ప్రమాణాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఇందులో ఎలాంటి వివక్షతగాని రాజ్యాంగాన్ని ఉల్లంఘనగాని లేదని తెలిపింది. రాజస్థాన్ వివిధ సర్వీస్ (సవరణ) రూల్స్ ప్రకారం.. 2001లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్న అభ్యర్థులను ప్రభుత్వ ఉద్యోగాలు అనర్హులు అని తేల్చింది. ఇద్దరు పిల్లల నిబంధనను సమర్థిస్తూ.. 2017లో మిలటరీ నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత మే 25, 2018న రాజస్థాన్ పోలీస్‌లో కానిస్టేబుల్ ఉద్యోగం కోసం మాజీ సైనికుడు రామ్‌జీ లాల్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉండటంతో ఆయన దరఖాస్తును తిరస్కరించారు. దీంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆయన చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## ధరణి ధరఖాస్తులకు
# మోక్షం..!
### మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం




**హైదరాబాద్,ఫిబ్రవరి29:** తెలంగాణలో ధరణి పోర్టల్ లో సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం గురువారం మార్గదర్శాలు జారీ చేసింది. ఈ మేరకు తహశీల్దార్, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు,సీసీఎల్ఏ అధికారులను బదలాయించింది. ఎలాంటి మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయంచింది. మార్చి ఒకటి నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే 24వ తారీఖున ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన రివ్యూలో ధరణి అప్లికే షన్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించింది. మండలాల్లోనే అధికారులు దరఖాస్తులను పరిష్కరించనున్నారు. ధరణి పోర్టల్ లో సవరింపు కోసం 2,45,037 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. పట్టాదారు పాస్ పుస్తకాల్లో డేటా కరెక్షన్ కోసం లక్షకు పైగా అప్లికేషన్లు ఉన్నాయి. 17 రకాల మాడ్యూల్స్ సవరణకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య 2.45 లక్షలుగా ఉంది.

## ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయండి
### డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ వినతి

**హైదరాబాద్,ఫిబ్రవరి29:** అంబేదర్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌లకు నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఉపకారవేతనం తదుపరి విడుత నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం విదేశాల్లో చదువుకుంటున్న 7 వేల మందికిపైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన తెలంగాణ విద్యార్థులకు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌లు అందించామని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ చదువుతున్న రవి పెరుపంగ అనే విద్యార్థి.. తాను కాలేజీ ఫీజు చెల్లించేందుకు రెండో విడుత స్కాలర్‌షిప్ ఇంకా విడుదల కాలేదని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ఎస్సీ కమ్యూనిటీకి చెందిన తనకు ఇప్పటికే అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ మంజూరయిందని వెల్లడించారు. అయితే ఇప్పటివరకు సెకండ్ ఇన్‌స్టాలమెంట్ రాలేదని చెప్పారు.

## మేడారం హుండీల
# లెక్కింపు ప్రారంభం

**వరంగల్,ఫిబ్రవరి29:** తెలంగాణ మహా కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం మహాజాతర హుండీల లెక్కింపు హన్మకొండలోని తితిదే కళ్యాణ మండపంలో గురువారం ప్రారంభమైంది. ఎండోమెంట్, రెవెన్యూ, జాతర ట్రస్ట్ బోర్డు సభ్యులు, పోలీసు సమక్షంలో హుండీలు తెరుచుకున్నాయి. 518 హుండీలను 10 రోజుల పాటు అధికారులు లెక్కించనున్నారు.

## మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా అవకాశం ఇవ్వాలనీ మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి అందరి వాడు భూక్యా బాలు నాయక్ విన్నవించారు







**మహబూబాబాద్ :** గౌరవనియులు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారిని మరియు ప్రభుత్వ విప్ %ఽ% డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్. రాంచందర్ నాయక్ గారిని వారి వారి యొక్క కాంప్ కార్యాలయలలో మర్యాద పూర్వకంగ కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించి మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా అవకాశం ఇవ్వాలనీ మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి అందరి వాడు లిభూక్యా బాలు నాయక్ విన్నవించారు వారు మాట్లాడుతు మీయొక్క సేవా కార్యక్రమాలు చాలా బాగున్నాయని కొనియాడి అలాగే కాంగ్రెస్ పార్టీ గెలుపు కోరకు చాలా కృషీ చేశారని చెప్పి విద్య వంతులైన మీకు



తప్పకుండా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నేను మరియు మీకు యొక్క స్థానిక డోర్నకల్ యం.యల్.ఏ మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచందర్ నాయక్ గారు మరియు పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ జెన్న రెడ్డి భరత్ చందర్ రెడ్డి గార్లతో మాట్లాడి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారుఅదేవిధంగా విప్ %ఽ% ఎం.యల్. ఏ డాక్టర్.రాంచందర్ నాయక్ గారు సానుకూలంగా స్పందించి తప్పకుండా అవకాశం కల్పిస్తామని చెప్పారు భూక్యా బాలు నాయక్ గారితో పాటు ఓయూ ట్రైబల్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు దరవత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బానోత్ విష్ణు నాయక్, రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా ప్రచార కార్యదర్శి గుగులోత్ వేణు గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ భుక్యా అప్రియ నాయక్ కాంగ్రెస్ యువజన నాయకులు మూడ్ సోమాజీ నాయక్ కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేందర్ నాయక్ కాంగ్రెస్ యూత్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ తదితరులు కలిశారు

# రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకం : పిడమర్తి రవి



**మహబూబాబాద్ అర్బన్ :** బీజేపీ పార్టీ రిజర్వేషన్లకు వ్యతిరేక పార్టీ అని మాదిగ ఐకాస అధ్యక్షుడు,ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి ఆరోపించారు. గురువారం మహబూబాబాద్ అర్బన్ లోని గుమ్ముడురు లో మాదిగ జోడో యాత్ర నిర్వహించారు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న యాత్రలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో ఈ రోజు పర్యటించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రధాని మోదీ... ఎస్సీల వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. తర్వాత రెండు పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. రామ మందిరం ప్రారంభించి ఓట్లు అడుగుతున్న మోదీ.. వర్గీకరణ చేసి ఓట్లు అడిగితే మాదిగలు నమ్ముతారన్నారు కొన్ని కులాల ప్రజలతో బీజేపీ వర్గీకరణ చేయడం లేదు అని మాదిగ నాయకులతో మాత్రం వర్గీకరణ చేస్తున్నామని అంటున్నారని రెండు నాలుకల ధోరణి కలిగిన వారిని ఎలా నమ్మొచ్చో ప్రజలే నిర్ణయించు కోవాలి అని ఈ మత తత్వ పార్టీ బీజేపీ ని నమ్మడం అంటే విష పాములతో సహవాసం లాంటిది అని ఏ రోజుకైనా అది కాటేసి మానక తీరుతుంది అని అన్నారు తెలంగాణలో అతి పెద్ద కులమైన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మాదిగలకు రాష్ట్రంలో నామినేటెడ్ పద వుల్లో దళితులకు 75 శాతం కేటాయించాలన్నారు. లోక్సభ స్థానాల్లో ఎస్సీలో రెండు, జనరల్ సీటులో కేటాయించాలన్నారు. తెలంగాణ మాదిగలకు ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా నాయకులు కొదారి వినాయక్ రావు,గడ్డ యాదయ్య,జెల్లా వెంకటేష్,మంగళంపల్లి కన్నా,గజ్జల మల్లికార్జున్,ముత్యపోగు నరసింగరావు,మంగళంపల్లి రాజ్ కుమార్ ,కామ సంజీవరావు,మొలకల నరేష్ ,ఇనుగుర్తి సుధాకర్,కంపాటి ఉప్పలయ్య, పడిశాల వెంకన్న ,పోలేపక వెంకన్న ,మీసాల సురేష్ ,సిరిపురం వీరన్న,తిప్పర్తి శ్రీనివాస్,తిప్పర్తి ప్రసాద్ ఉప్పలమ్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# లకావత్ లక్ష్మీనారాయణ పెరుగుతున్న మద్దతు

**- ఎల్ హెచ్ పి ఎస్ (ఎక్ మత్రో) మహబూబాబాద్ పార్లమెంటు ఇంచార్జీ రవీందర్ నాయక్**



**డోర్నకల్ గౌతమ్ న్యూస్ ఫిబ్రవరి 29,**డోర్నకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు టికెట్ లకావత్ లక్ష్మీనా రాయణ కేటాయించాలని ఎల్ హెచ్ పి ఎస్, (ఎక్ మత్రో), మద్దతు ప్రకటించారు.. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎల్ హెచ్ పి,(ఎక్ మత్రో), పార్లమెంటు ఇంచార్జీ రవీందర్, నాయక్ మాట్లాడుతూ.. లకావత్ లక్ష్మీనారాయణ చదువుకున్న వ్యక్తి డాక్టర్ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నాయకులని కాంగ్రెస్ పార్టీ కోసం అనేక సేవలు చేశారని గిరిజన సమస్యలు బయ్యారం ఉక్కు పరిశ్రమలపై పార్లమెంట్ గలవిప్పి మనకి రావాల్సిన నిధులు కోసం పోరాటం చేస్తాడని, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నప్పుడు లకావత్ లక్ష్మీనారాయణ సతీమణి జడ్పిటిసిగా ప్రజలకు సేవ చేశారని మహబూబాబాద్ జిల్లా ప్రజలతో విడదీయరాని బంధం ఉందని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మహబూబాద్ పార్లమెంట్ టికెట్ లకావత్ లక్ష్మీనారాయణ కేటాయించాలని కోరారు..ఈ కార్యక్రమంలో, కురవి మండలం అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్, దారవత్ బాలు, రాములు, రామదాసు, బాసు, తదితరులు పాల్గొన్నారు..

# బొడ్రాయి తండాలో వివాహానికి హాజరైన డా లకావత్ లక్ష్మీనారాయణ నాయక్



**డోర్నకల్ ఫిబ్రవరి 29 గౌతమ్ న్యూస్ :-** డోర్నకల్ మండలం బొడ్రాయి తండాలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తేజావత్ దేవా,సంపూర్ణ దంపతుల ప్రథమ పుత్రిక లహరిక వివాహానికి హాజరైన టీపీసీసీ సభ్యులు మహబూబాబాద్ పార్లమెంట్ ఆశవాహ అభ్యర్థి డా లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ – ఈ సందర్బంగా లహరిక, తరుణ్ నూతన జంటలకు బంజారా ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి బావుకరించారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వందేళ్లు వర్ధిల్లాలని ఆధునిక సమాజంలో ఎన్నో విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ ఎక్ మత్రో వ్యవస్థాప రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్, మహబూబాబాద్ ఇంచార్జి రవీందర్ నాయక్, భీమా నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్,సీనియర్ నాయకులు బాసు రాందాస్ నరసింహ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.
దీనికంటే ముందు గ్రమ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రమేష్, బాసు, రాందాస్, రాములు, ఎల్ హెచ్ పి ఎస్ ఎక్ మత్రో మహబూబాబాద్ ఇంచార్జి తేజావత్ రవీందర్ నాయక్..వారికి ఘనంగా శాలవాతో సత్కరించి స్వాగటించారు...

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**అడ్డగూడూర్ మండలం ఫిబ్రవరి:29** అడ్డగూడూరు గ్రామానికి చెందిన భూపతి లింగమ్మ (కమ్మంపాటి లక్ష్మమ్మ కూతురు) చిన్న కూతురు పావని వివాహం.. కోటమర్తి వాసి నాగరాజు గౌడ్ తో అడ్డగూడూరు వేదికగా గురువారం జరుగగా.. యాదాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ సతీశ్ గౌడ్, కోటమర్తి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తలూరి సోమన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. నిండు నూరేళ్లు పిల్లా పాపలతో వర్ధిల్లాలని దీవించడం జరిగింది.

# ఇంటర్ నేషనల్ కొరియర్ సర్వీస్ ప్రారంభం



**గౌతమ్ న్యూస్ నందిగామ** యన్టీఆర్ జిల్లా నందిగామ రైతుపేట యన్టీఆర్.రోడ్ (సిఎం.రోడ్) లో గల రావూరి కాంప్లెక్స్ వద్ద హిబిక్స్ ఓవర్సీస్ సంస్థకు చెందిన అనుబంద సంస్థ %బూబు%. ఇంటర్ నేషనల్ కొరియర్ సర్వీస్ బ్రాంచ్ ఆఫీస్ మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ వారి ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ప్రారంబించారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ మాట్లాడుతూ ఈ కొరియర్ బ్రాంచ్ ద్వారా దేశీయ %ఽ% అంతర్జాతీయ స్థాయిలో త్వరితగతిన వస్తువులను చేరవేయడం జరుగుతుందని అన్నారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని డైరెక్టర్ మనోజ్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గిరిజన యువతికి గురుకులాలో లెక్చరర్ ఉద్యోగం



**గౌతమ్ న్యూస్ టేకులపల్లి, పిబ్రవరి29:** టేకులపల్లి మండలంలో మారుమూల గ్రామానికి చెందిన మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన గిరిజన యువతి గురుకుల లో లెక్చరర్ ఉద్యోగం సాధించింది. గురువారం టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామపంచాయితీ లో కొండంగుల బోడు గ్రామానికి చెందిన బానోత్ ప్రవల్లిక అనే యువతి 2023 సంవత్సరంలో గురుకుల లో జరిగిన లెక్చరర్ ఉద్యోగ నియామకంలో ఉద్యోగం సాధించిన సందర్భంగా ప్రవల్లిక ను గ్రామాలలో పలువురు అభినందించారు.

# ఆస్తి పన్ను బకాయిల వడ్డీ పై 90% రాయితి

### మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్



**గౌతమ్ న్యూస్ (తొర్రూరు ప్రతినిధి) ఫిబ్రవరి 29** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి పన్ను బకాయిదారులు అస్తి పన్ను బకాయిపై విధించే వడ్డీ పై 90 శాతం రాయితీ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను చెల్లింపునకు మరో నెల రోజులు గడువు ఉన్నందున ఈ నేపథ్యంలో ప్రజలకు వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లించిన వారికి మాత్రమే ఈ వడ్డీ రాయితీ అమలవుతుందని అన్నారు. పాత బకాయిలపై కేవలం 10 శాతం వడ్డీ ఒకేసారి చెల్లించేలా వన్ టైం స్కీం తీసుకొచ్చినట్లు తెలిపారు. 2023 మార్చినాటికి ఆస్తి పన్ను. వడ్డీ. జరిమానాలు చెల్లించిన వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని వారు చెల్లించిన 90% వడ్డీ మొత్తాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నులో రాయితీ కల్పించనున్నట్లు తెలిపారు.

# పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం

**గౌతమ్ న్యూస్ టేకులపల్లి, ఫిబ్రవరి29,** : టేకులపల్లి మండలంలోని పలు గ్రామాలకు ది :01/03/2024 రోజున విద్యుత్ అంతరాయం ఉంటుంది.వ్యవసాయ రైతుల నిమిత్తం, ముత్యాలంపాడు 11 కెవి ఫీడర్ డెవలప్మెంట్ వర్క్ ఉన్నందున, ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 3:00 గంటల వరకు అంతరాయం ఉంటుంది. ఈ క్రింద తెలుపబడిన గ్రామాలలో ముత్యాలంపాడు, రాంపురం, పాత తండా, కొత్త తండా, తార్య తండా, స్టేషన్ తడికలపూడి, ఈర్య తండా, పాత తడికలపూడి, లక్ష్మీపురం తడికలపూడి ఈ గ్రామాలలో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుంది అని బొమ్మానపల్లి ఏ ఈ బుజ్జి కన్నయ్య తెలిపారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



**గౌతమ్ న్యూస్ నందిగామ** ఎన్టీఆర్ జిల్లా నందిగామ శ్రీ శూఖ శ్యామలంబ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు ఈరోజు జరిగింది 8 నెలల 16 రోజుల కు నాలుగు లక్షల 98 వేల 291 రూపాయలు వచ్చింది వెండి 104 గ్రాములు వచ్చింది అని కార్యనిర్వహణ అధికారి గంగాధర్ తెలిపారు

# ఘనంగా ప్రతిష్టా మహోత్సవం

**గౌతమ్ న్యూస్ నందిగామ**నందిగామ మండలం కూడలి దాములూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి దేవత సహిత శ్రీ చక్ర ధ్వజస్తంభ శివ లింగమూర్తి నందీశ్వర దేవత ప్రతిష్ట మహోత్సవములు ఈనెల 27 నుండి 29 ఈరోజు వరకు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి పవిత్ర క్షేత్రమైన అనేకమంది ముక్తి పొందిన నది సంగమ పుణ్యస్థలమునందు దేవాదాయ ధర్మాదాయ శాఖ కామన్ గుడిఫండ్ గాదెల వెంకట నరసింహారావు ద్రవ్య సహాయ సహకారాలతో శోభాయమానంగా నిర్మించిన అన్నదాన సత్రము గోశాల మరియు దేవాలయం నందు ఈరోజు ఉదయం 9 గంటల 58 నిమిషాలకు శ్రీ చక్ర రాజరాజేశ్వరి దేవతను ధ్వజస్తంభము మరియు శిఖరము నందీశ్వర లింగమూర్తిలను త్రయాహిక దీక్షతో జరిపారు కావున యావన్మంది భక్తులు ఈ దేవి ప్రతిష్టలందు పాల్గొని తీర్థ అన్న ప్రసాదమును సేకరించవలసిందిగా శ్రీ రాజరాజేశ్వరి చల్ల వెంకట కృష్ణ ట్రస్ట్ చైర్మన్ శ్రీ గాదెల వెంకటేశ్వరరావు బాబు తెలిపారు
శ్రీ రాజరాజేశ్వర సమేత శ్రీ పరమేశ్వర శాంతి కళ్యాణము వైభవంగా జరిగినది
అనంతరం భక్తులకు ఫలహారం అన్నసమారాధన అందించారు.

## శ్రీ శ్రీ శ్రీ లలితా దేవి పంచాయత ఆలయ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

**గౌతమ్ న్యూస్ నందిగామ** రానున్న రోజుల్లో శ్రీ అగస్త్య పీఠం ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా వెలుగొందుతోంది : ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ వీరులపాడు మండలం నరసింహారావు పాలెం గ్రామంలోని శ్రీ అగస్త్య పీఠంలో నూతన నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ లలిత దేవి పంచాయత అమ్మవారి ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించారు ..
ముందుగా శ్రీ అగస్త్య పీఠంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠానికి విచ్చేసిన శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ స్థానిక పిఠాధిపతి శ్రీశ్రీ సుగుణానంద స్వామీజీ ఘన స్వాగతం పలికి.. ప్రత్యేక పూజలు చేయించారు ..ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ లలితా దేవి అమ్మవారి ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. శ్రీ అగస్త్య పీఠం రానున్న రోజుల్లో ఆధ్యాత్మిక కేంద్రంగా.. లలితా దేవి అమ్మవారి పుణ్యక్షేత్రంగా విలసిల్లుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శాలువాతో సత్కరించిన ఆలయ పండితులు వేదాశ్వీర్వచనాలు అందజేసారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి.. శ్రీ శ్రీ సుగుణానంద స్వామీజీ కలిసి భక్తులకు అన్నం వడ్డించారు ..

# జగ్గయ్యపేట శ్రీ చైతన్య పాఠశాల లో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**గౌతమ్ న్యూస్ నందిగామ** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట లో గల స్థానిక శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో ప్రిన్సిపాల్ కొనకంచి లావణ్య వారి ఆధ్వర్యంలో సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తాము చార్టుల తో తయారుచేసిన ప్రోజెక్ట్ లను ప్రదర్శించారు. జగ్గయ్యపేట యం.ఈ. ఓ. చిట్టిబాబు వారు విద్యార్థుల ప్రతిభను చూసి అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొనకంచి లావణ్య మాట్లాడుతూ "మనిషిని చీకట్లో నుండి వెలుగులోకి తీసుకెళ్ళే సాధనమే సైన్స్ " అంటూ సైన్స్ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసి వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడైన సర్.సి.వి.రామన్ (చంద్రశేఖర వెంకట రామన్ ) యొక్క గొప్పతనాన్ని రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతాన్ని కనుగొన్న రోజుని (ఫిబ్రవరి – 28 ) " సైన్స్ డే " గా జరుపుకుంటారని విద్యార్థులకు తెలియజేశారు.ప్రాజెక్ట్ చార్ట్స్ ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమానికి ఫిజిక్స్ లెక్చరర్ హనుమంతురావు, కెమిస్ట్రీ లెక్చరర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎజీయం. మురళీకృష్ణ , ఆర్.ఐ.టి., వినోద్, డీన్.వి., కృష్ణ , ప్రైమరీ – ఇన్చార్జ్ ఝాన్సీ , ప్రీ – ప్రైమరీ ఇన్చార్జ్ లిల్లీ రెడ్డి,ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానం లో నిలవాలి. నేడు సిద్ధార్థ హై స్కూల్లో ఫేర్వెల్ డే




**నర్సంపేట ప్రతినిధి గౌతమ్ న్యూస్ మార్చి 1** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి అన్నారు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలన్నారు. ప్రతి విద్యార్థి తమలక్షాన్ని ఎంచుకొని చదవాలన్నారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి .జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్ గౌడ్ ,వల్ల వేణు ,వైనాల రాజు ,దామర గణేష్, కొండపర్తి కృష్ణమోహన్, పొన్నం రమేష్ . ఆరే రాజు విష్ణు .బాలరాజు. కళ్యాణ్ నవీన్ వెంకటేశ్వర్లు వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు టెండర్లు నిర్వహించాలి.సీపీఎం

## 50ఆకుల కట్టకు5 రూపాయలు చెల్లించాలి



**ఇల్లందు గౌతమ్ న్యూస్ ఫిబ్రవరి 29**స్థానిక ఏలూరి భవన్ లో జరిగిన సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గిరిజనులకు రెండో పంటగా జీవనోపాధి కల్పిస్తున్న తునికాకు సేకరణ కొరకు ప్రభుత్వం తక్షణమే టెండర్లు పూర్తిచేసి,మోడెం కొట్టించాలని డిమాండ్ చేశారు.ఆకు సేకరణ కూలీలకు 50ఆకుల కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇతర పనులకు గత రేట్లపైన అదనంగా30శాతం పెంచాలని,చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న బోనస్ ను తక్షణమే చెల్లించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు10 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇల్లందు బస్ డిపో ఏర్పాటు హడావిడిగా ఏర్పాటు చేశారు.కనీసం డిపో లో డీజిల్ బంక్ ఏర్పాటు చేయకపోవడం, డిపో పేరు తో బోర్డు పెట్టక పోతే ఎలా అని అన్నారు.2016లో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ రోళ్ళపాడులో శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టు ను నాడుమంత్రి, ఎంఎల్ఏ లు గా ఉన్న జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోరం కనకయ్య గార్లు సీతారామ ప్రాజెక్టు నీటిని రోళ్ళపాడు కు మళ్లించి ఇల్లందు గిరిజన నియోజక వర్గానికి న్యాయం చేయాలని కోరారు.ప్రజా ప్రభుత్వం గా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లందు 100పడకల ఆసుపత్రిని అభివృద్ధి పరిచి ఇల్లందు కు పూర్వ వైభవం తేవాలని విజ్ఞప్తి చేశారు.
ఈకార్యక్రమంలో, అబ్దుల్ నబి,తాళ్లూరి కృష్ణ,మన్యం మోహన్ రావు, కూకట్ల శంకర్,ఖాదర్, మాదారపు వెంకటేశ్వర్లు,సంధ్య,సుల్తానా పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండలం లింగాపురం విలేజ్ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం రోడ్డు పనులు ప్రారంభం



**నర్సంపేట ప్రతినిధి గౌతమ్ న్యూస్ మార్చి 1**చెన్నారావుపేట మండలంలిలింగాపురం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంనకు వెళ్లే రహదారి అభివృద్ధి పనులను నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి గారి ప్రత్యేక నిధులతో ప్రారంభించినట్టు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ తెలిపారు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారితో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు అందరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని అన్నారు అడగగానే రహదారి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారికి గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,మాజీ ఉపసర్పంచ్ రాగిరి కమలాకర్,మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ గోపతి ఎల్లయ్య,గోపతి కుమారస్వామి,గోపతి కొమురయ్య,ఇందూరి రాజు,వెంగళదాసు రామ్మూర్తి,లక్ష్మి నారాయణ,గొట్టే శివ,తలెబోయిన రాజు,చేలగోల దూడెలు,చేలగోల రాజు,రాజబోయిన ఐలయ్య, రాజు,చిన్నాల శ్రీను,మూగల రాజుకుమార్,దగ్గుల పాణి,గన్నేవరం శంకరయ్య,కంది రవి,శ్రీను,మచ్చిక రాంబాబు,దేనబోయిన చేరాలు,వెంగళదాసు రాజేందర్,అఖిల్,గడ్డం వేణు,పోశాల మల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారులి

## ప్రభుత్వం కులవృత్తులకు అండగా ఉండాలి: తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కుడికాల భాస్కర్



**నర్సంపేట ప్రతినిధి గౌతమ్ న్యూస్ మార్చి 1** తెలంగాణలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కుడికాల భాస్కర్ అన్నారు. నర్సంపేట మార్కండేయ కాలనీలో మార్కండేయ కాలనీ కమిటీ బాధ్యులతో చేనేత ఐక్యవేదిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండి వారికి ప్రోత్సాహాలు అందించే విధంగా చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర భాస్కర్ అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలోని పద్మశాలీల పక్షాన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే సంక్షేమ పథకాలన్నీ కూడా పద్మశాలి కుల బాంధవులకు అందే విధంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక పోరాటం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని పద్మశాలి కుల బాంధవులను ఐక్యత చేసే విధంగా పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, కార్యదర్శి సుభాష్, ఉపాధ్యక్షులు ఆడెపుకొమ్మాలు,ముఖ్య సలహాదారులు జడల శ్రీనివాస్, గొల్లపల్లి మల్లేశం, కమిటీ సభ్యులు అందే సాంబయ్య , శ్రీనివాస్, పుట్ట రాజు, కనక కుమారస్వామి, బయ్య రాము, జడల రాహుల్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# సీఐటీయూ వారి ఆధ్వర్యంలో కార్మికుల నిరవధిక సమ్మె




**టేకులపల్లి గౌతమ్ న్యూస్ ఫిబ్రవరి 29 :** టేకులపల్లి మండలంలో పీఎంహెచ్ హాస్టల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి గత 18 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, క్యాటరింగ్ విధానం రద్దు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం 15600 వేతనం ఇవ్వాలని, ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని,డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పీఎంహెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నిరవధిక సమ్మె 3వ రోజు సమ్మె ను సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి ప్రారంభించారు. అనంతరం జయ అధ్యక్షతన జరిగిన సభలో నబి పాల్గొని మాట్లాడుతూ మొన్న సమ్మె ప్రారంభం రోజు సమ్మె శిభిరం వద్దకు వచ్చిన డీడీ, ఏటీడిఓ గార్లు వెంటనే పై అధికారులకు తెలిపి తక్షణం వేతనాలు వచ్చే విధంగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.నేటికీ మూడు రోజులు ఐనా ఇప్పటికీ సమస్య పరిష్కారం కావట్లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమ్మె లో కుంజ జయ, ఈసం స్వరూప,హలావత్ అనిత, పాయం విజయ భారతి, తోలెం సుజాత, తాటి భారతి,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రతిష్ట మహోత్సవం

## అంగరంగ వైభవంగ విరాంజనేయ స్వామి వారి ప్రత్యేక పూజలు



**టేకులపల్లి గౌతమ్ న్యూస్ ఫిబ్రవరి 29** :టేకులపల్లి మండల పరధిలోని మొక్కంపాడు తండా గ్రామంలో నేడు శ్రీ అభయ ఆంజనేయస్వామి గుడిలో ఒంటె వాహన ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగ జరిగింది . విరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .... ఒంటె వాహన ప్రాణ ప్రతిష్ట...హనుమ వాహనం ఒంటె దాతలు (రెడ్డి రౌతు రత్నరావు బ్రదర్స్ )తదనతరం... ఆంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 1:00 పీఎం కు మహా అన్నదానం కార్యక్రమం జరిగింది భక్తులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కార్యక్రమం ను విజయవంతం చేసారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసిన మళ్ల సురేంద్ర



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ ఫిబ్రవరి 29** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, చింతకాయలు అయ్యన్న పాత్రుడు, అనకాపల్లి మాజీ శాసనసభ్యులు శ్రీ పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబునాయుడు సతీమణి, నారా భువనేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర టీడీపీ బీసీ విభాగం గవర సాధి కార కన్వీనర్ మళ్ళ సురేంద్ర మరియు అనకాపల్లి నియోజవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థి మృతి కుటుంబానికి తగిన న్యాయం ప్రభుత్వమే బాధ్యత వహించాలి.పిడి ఎస్ యూ




**టేకులపల్లి గౌతమ్ న్యూస్ ఫిబ్రవరి 29** :అదిలాబాద్ జిల్లా మాంగ్లూర్ల గ్రామంలో శివకుమార్ అనే ఇంటర్ విద్యార్థి ఇంటర్ పరీక్షలో నిమిషం నిబంధన మూలాన తాను పరీక్ష రాయలేకపోయానని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మృతికి కుటుంబానికి ప్రభుత్వమే బాధ్యత వహించి, ఆ విద్యార్థి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోశాధికారిజె.గణేష్ఒకప్రకటనలోతెలిపారు.ప్రజాపాలనంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొత్త సీసాలో పాత సారా లనే ఉందని గత ప్రభుత్వ వైఖరిని అమలు చేస్తూ పేరుకు మాత్రం ప్రజాపాలనని చెప్తుందని రాష్ట్రంలో రవాణా సౌకర్యమే సరిగ్గా లేనటువంటి గ్రామాలు ఎన్నో ఉన్నాయని ఇలాంటి క్రమంలో పరీక్షలకు తగిన సమయంలో విద్యార్థులు ఎలా హాజరవుతారని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇటు విద్యార్థులకు ఎన్నో హామీలను ఇచ్చి నేడు వారు చెప్పిన సమయానికి అమలు చేస్తున్నార.? అని హామీలను నీటి మీది రాతల్లా మార్చిన ఈ ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని నిమిషం నిబంధనతో ఈరోజు విద్యార్థి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని గతంలో రాష్ట్రస్థాయి ఎంపిక పరీక్షల్లో కూడా ఇదే వైఖరి నెలకొన్నదని దీని మూలాన పేద బలహీన వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని తక్షణమే ఈ నిబంధనలను సడలింపు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (థియరీ) (1వ,2వ సం.,) 2024 మార్చ్,1వ తేదీ నుండి జరగబోయే వ్రాత పరీక్ష కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్.,



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్, ఫిబ్రవరి 29:** జిల్లా లో తేది.01.03.2024 నుండి 20.03.2024 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకులి ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (థియరీ) (1వ,2వ సం.,) 2024 వ్రాత పరీక్ష కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.అనకాపల్లి జిల్లాలో మొత్తం 38 సెంటర్ లలో 28,621 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. విద్యార్థులు 8 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 8.30 గంటల నుండి వ్రాత పరీక్ష రాసే సెంటర్ లకు అభ్యర్థులను అనుమతిస్తారు. ఉదయం 9 గంటలకి ఒక నిమిషం దాటినా అభ్యర్థులను వ్రాత పరీక్షకు అనుమతించరు. పరీక్ష పూర్తయ్యేంతవరకు పరీక్షా కేంద్రం నుండి అభ్యర్థులు బయటకు వెళ్ళుటకు అనుమతించరు. ఇది గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగా రావాలన్నారు. సున్నితమైన పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా కొనసాగుతుందన్నారు. వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించే నియమ నిబంధనలు పాటించాలి. సెల్ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు మొదలైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు, వైఫై మూసి వేయవలెను.144 సెక్షన్ అమల్లో ఉన్నందున, పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడడం నిషేధం. అభ్యర్థులకు ముఖ్య గమనిక పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్ ఉన్న విద్యార్థుల నే అనుమతించబడును.
మంచినీటి సదుపాయం ఆయా పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాగులు కానీ, మొబైల్ ఫోన్స్, ఇతర ఏ ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్లు కానీ పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించబడవు. వాటికి పూర్తి బాధ్యత అభ్యర్థులదని తెలియజేయుచున్నాము.విద్యార్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్ కి మరియు చెడు ప్రవర్తనకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్ ఫైర్ మీన్స్) యాక్ట్, 1997 అను చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడును.

# నెరవేరనున్నా శతాబ్ది నాటి కల

**డిప్యూటీ సిఎం కృషితో తాచేరు నదిపై వంతెన నిర్మాణానికి ముందడుగు.**
**13.75 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సీఎం.**



**అనకాపల్లి గౌతమ్ న్యూస్ మాడుగుల,ఫిబ్రవరి,29.**మాడుగుల ప్రజల యాతనలు తెలిసిన నాయకుడు కాబట్టే డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు అవకాశం కల్పించుకుని మరి ప్రజల అవసరాలు తీరుస్తున్నారని ప్రజానీకం నీరాజనాలు పలికారు. తాచేరు నది పై వంతెన
శతాబ్ది కాలం నాటి నుండి కలగానే మిగిలిన తాచేరునదిపై వంతెన ఎట్టకేలకు నిర్మాణానికీ నోచుకొనుంది, ?3.40 కోట్ల రూపాయల %ూవీ+ౌ% నిధులతో మాడుగుల నుండి సాగరం కాలనీ దారిలో వెళ్లే 1.5 కి. మీ పొడవున వంతెన నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శంఖుస్థాపన చేశారు. నిర్మించనున్న ఈ వంతెన ద్వారా 20 గ్రామల ప్రజలకు రాకపోకలకు ఆటంకం లేకుండా ఉండనుందని, ప్రజల అవసరాలు తెలుసుకుని ఎన్నడూ లేనివిధంగా పల్లె ప్రగతి పథంలో నడిపేందుకు కంకణం కట్టుకున్న మంత్రి సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ నదిపై వంతెన నిర్మాణ పనులను మంత్రి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారికి సూచన చేశారు. ఈ నిర్మాణంలో పనిచేసే కార్మికులకు మేమున్నామని, అండగా నిలిచి, గ్రామస్తులందరూ తోడుగా నడవాలని పిలుపునిచ్చారు.
అభివృధి పనుల ప్రారంభోత్సవాలు వి.మాడుగుల గ్రామంలో ? 9.92 కోట్ల రూపాయల నిధులతో ప్రతి ఇంటికి కుళాయిలను, తాటిపర్తి గ్రామంలో ?23.94 లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించి, ఆవరణ మొక్కలను నాటారు.
సాగరం గ్రామంలో ?20 లక్షల రూపాయల నిధలతో నిర్మించిన సీసీ రోడ్లు ను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీవెంకట రాజారాం, మండల పార్టీ అధ్యక్షులు రామ ధర్మాజ, మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కొత్త అమావాస్య పండుగ సందర్భంగా శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో రాటమహోత్సవం



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ ఫిబ్రవరి 29** రాబోయే ఏప్రిల్ 8 న జరుగబోయే అనకాపల్లి జిల్లా, అనకాపల్లి, గవరపాలెం లో వెలసిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య పండగ సందర్భంగా శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం లో వున్న బాలాలయం లో అమ్మవారి రాట మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు గా విచ్చేసిన అనకాపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త మలసాల భరత్ కుమార్, ప్రముఖ వైద్యులు డా. విష్ణుమూర్తి,82 వ వార్డ్ ఇంచార్జి మందపాటి జానకిరామరాజు,80 వ వార్డ్ కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్,83 వ వార్డ్ ఇంచార్జి జాజుల రమేష్ లు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ బండారు ప్రసాద్ మాట్లాడుతూ.." 7,8,9 న జరుపుకునే శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు ఇదే నాంది కార్యక్రమం అని.. ఇకనుండి ఉత్సవాల పనులు చురుగ్గా ప్రారంభిస్తామని"అన్నారు. చైర్మన్ కొణతాల మురళీకృష్ణ మాట్లాడుతూ "రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాధ్ సారథ్యంలో ఈ సంవత్సరం మరింత కట్టుదిట్టం గా.. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయడానికి సంకల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, అర్చకులు యనమండ్ర శ్రీనివాసు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, గౌరీ %జ్ఞుఎం% అధ్యక్షులు విల్లూరి శివసూరి, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ ఆళ్ల నాగేశ్వర్రావు, సత్యనారాయణమూర్తి దేవస్థానం చైర్మన్ %ఖ.ఎ%. నాయుడు,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ సకల గోవిందా, శ్రీ సిద్ధిలింగేశ్వర దేవస్థానం చైర్మన్ నుదురుపాటి తాతాజీ, మాజీ %ణఎం% చైర్మన్ గంగుపాం నాగేశ్వర్రావు, మలసాల కుమార్ రాజా, %ాణ% గ్రూప్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్ రాష్ట్ర వైద్య విభాగం కార్యదర్శి డా. బొడ్డేడ లక్ష్మినరసింహారావు,84 వ వార్డ్ ఇంచార్జి కోరుకొండ రాఘవ, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు వేగి త్రినాధ్, గైపూరి రాజు, భోగలింగేశ్వర దేవస్థాన డైరెక్టర్లు కొణతాల కృష్ణంరాజు,కాండ్రేగుల రాము, వాసుపల్లి తాతయ్యలు, కనకదుర్గ ఆలయ వ్యవస్థాపకులు %ా. ఎ%. రమణ, ఐటీ, సోషల్ మీడియా ప్రతినిధులు కొణతాల శ్యాం,డొంక సత్తిబాబు,కాండ్రేగుల శ్యాం,పిల్లా ఉమా మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్ల బస్తాల దొంగల పట్టివేత!! 14 మంది అరెస్టు రిమాండ్!!



**నాగర్ కర్నూల్ వనపర్తి ప్రతినిధి గౌతమ్ న్యూస్ మార్చి 2**ప్రభుత్వ గోదాముల్లో నిలువ ఉంచిన వడ్ల బస్తాలను రాత్రి రాత్రికి అక్రమంగా షట్టర్ తాళాలు పగలగొట్టి వడ్ల బస్తాలను రైస్ మిల్ యజమానులకు విక్రయిస్తున్న దొంగల ముఠాను పోలీసులు పట్టుకొని రిమాండ్ తరలించారు, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం రావు కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి, నాగర్ కర్నూలు జిల్లాలోని కోడేరు, పెద్ద దగడ, బల్మూర్, వెల్దండ మండల కేంద్రాల్లో గల ప్రభుత్వ గోదాములో నిల్వ ఉంచిన వడ్ల బస్తాలను అక్రమంగా తరలించి రైస్ మిల్ యజమానులకు విక్రయిస్తున్న విషయం గురించి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఫిర్యాదు మేరకు 14 మందిని అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగిందని ఆయన తెలిపారు, ఈనెల 28న వనపర్తి జిల్లాలోని చిన్నంబావి పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల్లో పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన కేతనమోని రాంబాబు గడ్డి గోపుల పవన్ కళ్యాణ్, అదే మండలం పెద్ద కార్పముల గ్రామానికి చెందిన చింతపల్లి అభిషేక్ రెడ్డి, మరియు యాతం యాదగిరి తోపాటు నాగర్ కర్నూల్ మండలం నాగనూల్ గ్రామానికి చెందిన గొడుగు స్వామి , పెద్దకొత్తపల్లి మండలం గంటరావుపల్లి , గ్రామానికి చెందిన పూరు శివశంకర్ ఆమె వ్యక్తులను అరెస్టు చేసి రెండు లక్షల రూపాయల నగదు తో పాటు ఆరు సెల్ ఫోన్లు నాలుగు బొలెరో వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు, ఇదే కేసులో మరో ఏడు మంది నిందితులను కూడా అరెస్టు చేయడం జరిగిందని సిఐ నాగభూషణం రావు తెలిపారు, పెద్దకొత్తపల్లి మండలం పెద్దకారపాముల గ్రామానికి చెందిన బిళ్ళ కంటి మనుష్ తోపాటు ఎండి మహమూద్, చిన్న కార్ పాముల గ్రామానికి చెందిన బుడుగు యాదగిరి, నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామానికి చెందిన చింతనూరు శ్రీనివాసులు, పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన గడ్డి గోపుల బాలరాజు పెద్ద కార్పాముల గ్రామానికి చెందిన గువ్వల సాయికుమార్ ను అరెస్టు చేసి వారి దగ్గర నుంచి మూడు లక్షల 50 వేల రూపాయల నగదు తో పాటు ఏడు సెల్ ఫోన్ లను ఒక బులోరా వాహనంతో పాటు డిసిఎం వాహనని సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం రావు తెలిపారు, ప్రభుత్వ గోదాములో నిల్వ ఉన్న వడ్ల బస్తాలను దోపిడీ చేసి తరలించకపోయిన నిందితులను పట్టుకోడానికి వనపర్తి పోలీస్ సర్కిల్ పరిధిలోని పాన్ గల్ ఎస్సై వేణు, గోపాల్పేట ఎస్సై తో పాటు, చిన్నంబావి ఎస్సై మరియు వీపనగండ్ల ఎస్సై తో రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి గాలింపు ముమ్మరం చేపట్టి నిందితులను అరెస్టు చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు, నిందితులను పట్టుకోవడంలో చాక్యచక్యంగా పనిచేసిన పోలీస్ టీం లను జిల్లా ఎస్పీ తో పాటు వనపర్తి పోలీస్ సబ్ డివిజన్ డిఎస్పి అభినందించారు,

# మామ్స్ విజన్ స్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి ప్రతినిధి గౌతమ్ న్యూస్ మార్చ్ 1

24 గంటలు పుస్తక పటన చేసినప్పటికీ జ్ఞాపకశక్తి లోపం వల్ల ఎంతోమంది విద్యార్థులు చదువుల పట్ల రాణించలేకపోతున్న తరుణంలో వనపర్తి పట్టణానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు జి అనంతప్ప యాదవ్ కండ్లకు గంతలు కట్టుకొని సైన్స్ తో పాటు గణితంలో మెలకువలు జ్ఞాపక శక్తిని విద్యార్థులకు వివరించడం విశేషం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మామ్స్ విజన్ హై స్కూల్లో విద్యార్థులకు గణితంలో మెలకు వలు అద్భుతంగా ప్రదర్శించడం అందరిని ఆకట్టుకున్నది ఈ రోజుల్లో ఎన్నో కాంపిటీటివ్ పరీక్షల్లో నెగ్గడానికి నెలల తరబడి చదువుకుంటున్నప్పటికీ జ్ఞాపకశక్తి లోపం వల్ల విద్యా ర్థులు నిరుద్యోగులు ముందుకు రాణించలేకపోతున్నారని ఈ తరుణంలో రిటైర్డ్ ఉపాధ్యాయంగా ఉత్తమ జాతీయ ఉపాధ్యాయులుగా ఆయన అనేక విశిష్ట సేవలు విద్యార్థులకు అందించి ఆదరాభిమానాలు పొందడం గర్వకారణం, గణితంలో ఆటపాటలతో గణిత సూత్రాలను ఏ విధంగా గుర్తు పెట్టుకోవాలో విద్యార్థులకు పూసగుచ్చినట్టు వివరించారు, ఈ బోర్డుపై విద్యార్థులు రాసిన 100 పేర్లను అనంతప్ప కళ్లకు గంతలు కట్టుకొని ఆరోహణ అవరోహణ పద్ధతిలో చదివి చెప్పి విద్యార్థులను ఎంతగానో ఉత్సాహపరిచారు, గణితావ దాన ప్రదర్శనను అద్భుత జ్ఞాపకశక్తిని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిలో వివరించడం విశేషం, ఈ కార్యక్రమంలో మాంసం విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ పి ,ఎల్ల గౌడ్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు అనంతపను శాలువాతో ఘనంగా సత్కరించారు,



# ప్రశాంతంగా ఇంటర్ పరీక్ష ప్రారంభం



**నాగర్ కర్నూల్ వనపర్తి ప్రతినిధి గౌతమ్ న్యూస్ మార్చి 1**నాగర్ కర్నూల్ జిల్లాలో గురువారం నుండి ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో భాగంగా తెలుగు పరీక్ష జరగగా 5972 మంది పరీక్షకు హాజరు కాగా,207 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటరమణ తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 32 ఇంటర్ పరీక్షా కేంద్రాలలో జనరల్, వొకేషనల్ కలిపి 6179 మంది ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 5972 మంది విద్యార్థులు హాజరయ్యారని, జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని, 207 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జనరల్ అభ్యర్థులు 5066మందికి గాను 4894 మంది హాజరు కాగా, 172 మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ 1113 మందికి గాను 1078 మంది హాజరు కాగా 35మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.ఇంటర్ బోర్డు అధికారులు కూడా జిల్లాలో పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా వనపర్తి జిల్లాల్లో కూడా పరీక్షలు ప్రారంభమయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో త్రాగునీటి వసతితోపాటు మెడికల్ క్యాంపు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు, ఎండలు తీవ్ర రూపం దాచడంతో దాహంతో అలమట్టించి పోతున్నారని వెంటనే విద్యార్థులకు పరీక్ష కల్పించాలని వారు కోరారు,

## నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ గా జి.అర్.అర్.మోహన్ బాధ్యతలు స్వీకరించి, జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు



**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్, ఫిబ్రవరి 29:** సాధారణ బదిలీలలో భాగంగా జి.అర్.అర్.మోహన్ ఏలూరు ఏసీబీ డిఎస్పీ గా పనిచేస్తూ, బదిలీపై అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

**జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది ఫిబ్రవరి 28న మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.**





**అనకాపల్లి ప్రతినిధి గౌతమ్ న్యూస్ ఫిబ్రవరి 29** కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు పోలీసులు దాడి చేసి 2 కేసులు నమోదు చేసి, 5గురు నిందితులను అరెస్టు చేసి, రూ.2,020/- నగదును స్వాధీనం చేసుకున్న జిల్లా పోలీసులు.దేవరపల్లి మండలం మరియు గ్రామ సమీపంలో శారదా నది నుండి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఒక యూనిట్ అక్రమ ఇసుకను తీసుకెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ ను అదుపులో తీసుకుని, ట్రాక్టర్ ను, ఇసుకను స్వాధీనం చేసుకున్న దేవరపల్లి పోలీసులు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 8 మందిపై కేసులు నమోదు చేశారు.బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 24 మంది పై కేసులు నమోదు చేశారు.ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 174 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.57,190/- లు విధించారు.

ప్రజలకు దిశాయాప్‌పట్ల అవగాహన కల్పించి, 24 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,03,303 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,822మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 24 కేసులు నమోదు చేసి, 17 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని, 37 లీటర్ల అక్రమ మద్యం, 5 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకుని, 5,450 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన పోలీసులు. ఎస్పీ ఆదేశాలతో

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# ఉదయగిరి టీడీపీలో అసమ్మతి..

## చంద్రబాబు నో చెప్పినా పోటీ చేస్తా అని తెగేసి చెప్పిన బొల్లినేని

**హైదరాబాద్ :**నెల్లూరు జిల్లా ఉదయగిరి టీడీపీలో అసమ్మతి గళం భగ్గుమన్నది. ఉదయగిరి నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డ బొల్లినేని రామారావు తన అసంతృప్తిని వెల్లగక్కారు. ఎన్ఆర్ఐ సురేశ్‌కు టికెట్ ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తన అనుచరులతో గురువారం ప్రత్యేకంగా సమావేశమైన ఆయన తన బాధనంతా బయటపెట్టారు. ఈ సందర్భంగా బొల్లినేనికి అన్యాయం జరిగిందని ఆయన అనుచరవర్గం కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది.కనిగిరిలో తన అనుచరులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బొల్లినేని.. ఉదయగిరి అభ్యర్థి విషయంలో చంద్రబాబు నిర్ణయంతో కలత చెందానని తెలిపారు. తనకు టికెట్ రావడం లేదని తెలిసి చంద్రబాబును అపాయింట్‌మెంట్ అడిగినా ఇవ్వలేదని పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో అండగా నిలబడ్డా.. టికెట్ రానందుకు బాధగా లేదని.. చంద్రబాబు చూసిన విధానమే తనను కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 14 ఏండ్లుగా ఉదయగిరి ఇన్‌ఛార్జిగా పనిచేశానని.. టీడీపీ క్యాడర్ మద్దతు తనకే ఉందని తెలిపారు. కార్యకర్తల నిర్ణయానికి కట్టుబడి ఉంటానని.. వాళ్ల అభిప్రాయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. కచ్చితంగా ఉదయగిరిలో పోటీ చేసి తీరుతానని స్పష్టం చేశారు. ఆఖరి ప్రయత్నంగా చంద్రబాబును కలుస్తానని తెలిపారు. చంద్రబాబు వద్దు అన్నా పోటీ చేయడం ఖాయమని కుండబద్దలుకొట్టారు. టీడీపీలో బ్రోకర్లు రాజ్యమేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం తరహాలో బ్రోకర్లు టికెట్లు ఇప్పిస్తున్నారని మండిపడ్డారు.



# ప్లేస్కూల్‌లో బీజేపీ మహిళా కార్యకర్త మృతదేహం

**న్యూఢిల్లీ:** నాలుగు రోజుల కిందట అదృశ్యమైన బీజేపీ మహిళా కార్యకర్త మృతదేహం ఒక ప్లేస్కూల్‌లో లభించింది. వ్యాపార భాగస్వామి అయిన వ్యక్తి ఆమెను హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం అతడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. 32 ఏళ్ల వర్షా, బీజేపీ మహిళా కార్యకర్త. సోహన్ లాల్ అనే వ్యక్తితో కలిసి నరేలాలోని స్వతంత్ర నగర్‌లో ప్లేస్కూల్ ఏర్పాటు చేస్తున్నది. ఫిబ్రవరి 23న అతడితో కలిసి కనిపించిన ఆమె ఆ తర్వాత అదృశ్యమైంది.కాగా, ఫిబ్రవరి 24న తండ్రి విజయ్ కుమార్ వర్షా మొబైల్‌కు ఫోన్ చేశాడు. గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌లో మాట్లాడాడు. హర్యానాలోని సోనిపట్‌లో రైలు పట్టాలు వద్ద ఉన్న అతడు ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు చెప్పాడు. అనంతరం వీడియో కాల్‌లో మాట్లాడిన ఆ వ్యక్తిని సోహన్ లాల్‌గా వర్షా తండ్రి గుర్తించాడు. ఆ ప్రాంతానికి వెళ్లి చూడగా సోహన్ కనిపించలేదు.మరోవైపు పోలీసులు ఆ ప్లే స్కూల్‌లో వెతికారు. అయితే గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఆఫీస్ షట్టర్‌కు లాక్ వేసి ఉండటంతో లోపల వెతకలేదు. సోహన్ మొబైల్ ఫోన్‌ను ట్రాక్ చేయగా హర్యానాలోని బరౌటాలో చివరగా ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. అయితే సోహన్, వర్షా ఆచూకీ లభించలేదు.కాగా, ఫిబ్రవరి 28న వర్షా తండ్రి విజయ్ కుమార్ మరోసారి ప్లే స్కూల్‌కు వెళ్లాడు. షట్టర్ ఓపెన్ చేయాలని ఆ ఇంటి యజమానిని కోరాడు. ప్లే స్కూల్ ఆఫీస్ లోపల కుమార్తె వర్షా మృతదేహాన్ని తండ్రి గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ప్లే స్కూల్ వ్యాపార భాగస్వామి సోహన్ లాల్ చున్నీతో వర్షా గొంతునొక్కి ఆమెను హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానించారు. ఫిబ్రవరి 25న హర్యానాలోని సోనిపట్‌లో రైలు పట్టాల



వద్ద లభించిన గుర్తె తెలియని వ్యక్తి మృతదేహం సోహన్ లాల్‌దిగా భావించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సోలార్ పవర్ స్కీమ్‌కు క్యాబినెట్ ఆమోదం.. 78వేలు ఇవ్వనున్న కేంద్రం

**న్యూఢిల్లీ:** సౌర విద్యుత్తుపై కేంద్ర సర్కారు కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి ఇవాళ కేంద్ర క్యాబినెట్ ఆమోదం దక్కింది. సోలార్ పవర్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేసేందుకు కావాల్సిన ఖర్చులో కేంద్ర ప్రభుత్వం సుమారు 78 వేలు ఇవ్వనున్నది. దేశవ్యాప్తంగా దాదాపు కోటి ఇండ్లకు ఈ పథకం అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉచిత కరెంటు స్కీమ్ కింద కేంద్ర ప్రభుత్వం దాదాపు 76 వేల కోట్లు కేటాయించింది. రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కొంత ఖర్చును అందివ్వనున్నది. ఫిబ్రవరి 13వ తేదీన

ఈ స్కీమ్‌ను ప్రధాని మోదీ లాంచ్ చేసిన విషయం తెలిసిందే.కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఇవాళ మీడియాకు వెల్లడించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ఇవాళ క్యాబినెట్ భేటీ జరిగిందని, ఉచిత కరెంటు పథకానికి ఆమోదం దక్కిందని, ఈ స్కీమ్ కింద కోటి మంది కుటుంబాలకు 300 యూనిట్ల కరెంటు ప్రతి నెల ఉచితంగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఇక 2025 నాటికి అన్ని కేంద్ర ప్రభుత్వ బిల్డింగ్‌లపై రూఫ్‌టాప్ సోలార్ పవర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి చెప్పారు.




# షేక్ షాజహాన్‌ను ఆరేళ్లు సస్పెండ్ చేసిన టీఎంసీ

**కోల్‌కతా:** సందేశ్‌ఖాలీలో మహిళలపై వేధింపులు, భూ ఆక్రమణలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ షాజహాన్‌ఆరేళ్ల నిషేధం విధించింది తృణమూల్ కాంగ్రెస్ పార్టీ. ఇవాళ తెల్లవారుజామున షాజహాన్‌ను బెంగాల్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. టీఎంసీ పార్టీ నేత డెరిక్ ఒబ్రెయిన్ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ నుంచి షేక్ షాజహాన్‌ను ఆరేళ్లు సస్పెండ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ తీరును ఆయన తప్పుపట్టారు. బ్రిజ్ భూషణ్ లాంటి నాయకులపై చర్యలు తీసుకోవాలని టీఎంసీ నేత ఒబ్రెయిన్ డిమాండ్ చేశారు.ఉత్తర 24 పరగణాల జిల్లా మినాఖాలోని ఓ ఇంట్లో ఉంటున్న షాజహాన్‌ను గురువారం ఉదయం 3 గంటలకు అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. అనంతరం బసిర్హత్ కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి 5న రేషన్ పంపిణీ కుంభకోణంపై విచారణకు సంబంధించిన షాజహాన్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై సుమారు వెయ్యి మంది దాడికి పాల్పడ్డారు. అప్పటినుంచి ఆయన కనిపించకుండా పోయారు.దాదాపు 55 రోజులుగా తప్పించుకు తిరుగుతున్న షాజాహాన్‌ను పోలీసులు ఇవాళ పట్టుకున్నారు. కాగా, ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సందేశ్‌ఖాలీ ప్రాంత ప్రజలు హింసాత్మక నిరసనలు చేపట్టారు. ఈడీ, సీబీసై సైతం ఆయనను అరెస్టు చేయొచ్చని కోల్‌కత్తా హైకోర్టు బుధవారం స్పష్టం చేసిన విషయం తెలిసిందే.



# వీల్‌చైర్ లేక ప్రయాణికుడు మృతిపై.. ఎయిర్ ఇండియాకు రూ.30 లక్షల జరిమానా

**న్యూఢిల్లీ:** వీల్‌చైర్ ఏర్పాటు చేయకపోవడంతో వృద్ధుడైన విమాన ప్రయాణికుడు మరణించాడు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఈ సంఘటనపై తీవ్రంగా స్పందించింది. ఎయిర్ ఇండియాకు రూ.30 లక్షల జరిమానా విధించింది. ఫిబ్రవరి 16న 80 ఏళ్ల వృద్ధుడు తన భార్యతో కలిసి ఎయిర్ ఇండియా విమానంలో న్యూయార్క్ నుంచి ముంబై చేరుకున్నాడు. అయితే ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయిన ఆ విమానం నుంచి టెర్మినల్ వరకు ఆయనకు వీల్‌చైర్ ఏర్పాటు చేయలేదు. దీంతో కొంత దూరం నడిచిన ఆ వృద్ధుడు తీవ్ర అస్వస్థతకు గురై మరణించాడు. ఈ సంఘటనపై డీజీసీఏ స్పందించింది. ఎయిర్ ఇండియాకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఏడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేసింది.కాగా, ఈ సంఘటనపై ఎయిర్ ఇండియా వివరణ ఇచ్చింది. ఆ ప్రయాణికుడి భార్యకు వీల్‌చైర్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది. వీల్‌చైర్స్ కొరత వల్ల ఏర్పాటు చేసే వరకు వేచి ఉండాలని ఆ వృద్ధుడ్ని కోరినట్లు చెప్పింది. అయితే వీల్‌చైర్‌లో ఉన్న భార్యతో కలిసి తాను నడిచి వెళ్తానని అతడు చెప్పినట్లు పేర్కొంది.మరోవైపు ఎయిర్ ఇండియా వివరణపై డీజీసీఏ అసంతృప్తి వ్యక్తం చేసింది. వీల్‌చైర్ అవసరమైన దివ్యాంగుల పట్ల ఆ సంస్థ వ్యవహరించిన తీరుపై మండిపడింది. సంబంధిత నిబంధనలు ఉల్లంఘించిన ఎయిర్ ఇండియాకు విధించింది.



# నా సలహాలు నచ్చకపోవడం వాళ్ల ఖర్మ : హరి రామజోగయ్య లేఖ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో జనసేన స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీడీపీతో జత కట్టడం, సీట్ల పంపకంలో అన్యాయంపై కాపు సంఘం నాయకుడు, మాజీ మంత్రి హరి రామజోగయ్య గురువారం మరో లేఖను సంధించారు. టీడీపీ, జనసేన బాగు కోరి తాను ఇచ్చిన సలహాలు చంద్రబాబుకు, పవన్‌కు నచ్చినట్లు లేదని, తన సలహాలు నచ్చకపోవడం వాళ్ల ఖర్మ, ఇక తాను చేసేదేమీ లేదని ఘాటుగానే లేఖలో పేర్కొన్నారు.నిన్న పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సమీపంలో రెండు పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలోనూ పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ నన్ను ఎందుకు ప్రశ్నిస్తున్నారని, నా మద్దతుదారులైతే నన్ను ప్రశ్నించొద్దు. విదేశాల్లో కూర్చుని, టీవీల్లో కూర్చుని ప్రశ్నించడం కాదని, తనకు ఎవరి సలహాలు అక్కర్లేదంటూ ఆవేశంగా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై నొచ్చుకున్న హరి రామజోగయ్య గురువారం లేఖ రాశారని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

టీడీపీతో పొత్తు కుదుర్చుకున్నప్పటి నుంచి జనసేన నాయకుడు పవన్ కల్యాణ్ హరి రామ జోగయ్య లేఖలు రాస్తూ చంద్రబాబుతో జాగ్రత్తగా రాజకీయాలు డీల్ చేయాలని అప్రమత్తం చేస్తూ వస్తున్నారు. రెండు రోజుల క్రితం కూడా టీడీపీ, జనసేనల మధ్య సీట్ల పంపకంలో బడుగు, బలహీవవర్గాలకు అన్యాయం జరిగిందంటూ హరి రామజోగయ్య లేఖను రాశారు.బడుగు, బలహీన వర్గాల ఆశిస్తున్న ప్రకారం వారి సంతృప్తి మేరకు అధికారం పంచుకోవడంలో పవన్‌కల్యాణ్, చంద్రబాబు పాత్ర ఏమిటో తెలియకుండా ముందుకు వెళ్లటానికి వీల్లేదని స్పష్టం చేశారు. అధికారంలో సగభాగం జనసేనకు దక్కాలని, పవన్ కల్యాణ్



గౌరవప్రదమైన పదవిని దక్కించుకోవాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో ఈనెల 29న తానే వ్యక్తిగతంగా స్పందించి నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు.

# ఏపీ ఎన్నికల వేళ టీడీపీకి షాక్..

## మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కొడుకు అరెస్టు %ూూా చీవషం

**హైదరాబాద్ :**టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కొడుకు శరత్‌ను అరెస్టు చేశారు. జీఎస్టీ ఎగవేత, మనీలాండరింగ్ కేసులో కృష్ణా జిల్లా మాచవరం పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు.ప్రత్తిపాటి పుల్లారావు కొడుకు శరత్.. అవెక్సా కార్పొరేషన్ అనే కంపెనీని నడిపి స్తున్నారు. ఈ కంపెనీకి సంబంధించి జీఎస్టీ ఎగవేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే అతడిపై జీఎస్టీ అధికారులు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన మాచవరం పోలీసులు.. గురువారం నాడు అరెస్టు చేశారు. కాగా, ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు బదులు ఆయన కొడుకు శరత్ పోటీ చేయనున్నారు. ఇటీవల టీడీపీ-జనసేన ప్రకటించిన ఉమ్మడి అభ్యర్థుల జాబితాలో చిలకలూరిపేట నుంచి శరత్ టికెట్ దక్కించుకున్నాడు. ఈ క్రమంలో శరత్ అరెస్టుపై టీడీపీ నేతలు భగ్గుమన్నారు. పోలీసులతో కుమ్మక్కై అధికార పార్టీ నేతలు కావాలనే టీడీపీ నేతలను వేధిస్తున్నారని మండిపడ్డారు.తన కొడుకు శరత్ అరెస్టుపై ప్రత్తిపాటి పుల్లారావు స్పందించారు.

తన కుమారుడిపై అక్రమ కేసులు బనాయించి, అన్యాయంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కుమారుడు ఏ కంపె నీలోనూ డైరెక్టర్‌గా లేడని.. కనీసం షేర్ హోల్డర్‌గా కూడా లేడని స్పష్టం చేశారు. ఏ కంపెనీతో లావాదేవీలు లేని తన కుమారుడికి జీఎస్టీ ఎగవేతతో సంబంధమేంటని ప్రశ్నించారు. ఎన్నికల వేళ అక్కసుతో తమపై బురద జల్లాలని



ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. అక్రమ కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.

# రోడ్డెక్కిన సోయా రైతులు..

## ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టాలని రాస్తారోకో

**జైనథ్ :** సోయాకొనుగోళ్లను నిలిపివేయడాన్ని నిరసిస్తూ గురువారం ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని అంతర్రాష్ట్ర రహదారిపై రైతులు నాయకులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంటపాటు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ, రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ లింగారెడ్డి మాట్లాడుతూ.. జైనథ్, బేల, ఆదిలాబాద్ మార్కెట్ యార్డుల్లో సోయా కొనుగోళ్ల పేరిట మార్క్‌ఫెడ్ ఒక రోజు ప్రారంభించి నిలిపివేసిందని మండిపడ్డారు.

కాంగ్రెస్ నాయకులు, ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు ఎన్ఆర్ఈజీఎస్ పనులపై ఉన్న శ్రద్ధ రైతుల సంక్షేమంపై లేదన్నారు. మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తుందన్న నమ్మకంతో రైతులు సోయ నిల్వలను తీసుకొచ్చి పడరాని పట్లు పడుతున్నారన్నారు.

మరో వారంలో సోయా, శనగ ఉత్పత్తులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మనోహర్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం.ప్రహ్లాద్, గిమ్మ ఎంపీటీసీ కోల భోజన్న, అకోలి సర్పంచ్ కేశవ్, జైనథ్ మార్కెట్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ పాల్గొన్నారు.



# 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులకు కేవలం 2,692

## స్కూల్ అసిస్టెంట్ పోస్టులేనా..? : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ :** మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది బీఎడ్ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. 11,062 పోస్టుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే దాదాపు 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులకు కేవలం 2692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించిందని, మీరు ఏటా రెండు సార్లు చేపట్టాలని ప్రవీణ్ కుమార్ కోరారు. నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చిన కొన్ని అంశాలను సీఎం రేవంత్ ముందు ఉంచి, వాటిని పరిశీలించాలని కోరారు.సీఎం రేవంత్ ముందు ఉంచిన అంశాలు ఇవే.. 1. సుప్రీంకోర్టు తీర్పు మేరకు బీఎడ్ అభ్యర్థులకు ఎస్జీటీ పోస్టులకు అర్హత లేనట్లే. ఈ లెక్కన కొత్త కాలేజీ లకు అనుమతి ఇవ్వక పోవడం మంచిది. 2. బీఎడ్ చేసిన వారు పాఠశాల విద్యా శాఖలో కేవలం స్కూల్ అసిస్టెంటుకు మాత్రమే అర్హులు. వాళ్ల సంఖ్య దాదాపుగా నాలుగు లక్షలు ఉన్నది. కాని కేవలం 2629 పోస్టులే ప్రకటిస్తున్నట్లుగా వార్తలొస్తున్నయి. ఈ పోస్టులు ఎలాగైనా పెంచే విధంగా చూడగలరు. 3. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ (%ుజు%) నిర్వహించింది. నిజానికి టెట్ సంవత్సరానికి రెండు పర్యాయాలు నిర్వహించాలి. ఈ సారి కూడా టెట్ నిర్వహించి నోటిఫికేషన్ వేయడం చేస్తే బాగుంటుంది. లేదా టెట్, డీఎస్సీ రెండూ ఒకే సారి కూడా చేస్తే చాలా మందికి అర్హత వచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్ కాబట్టి పెద్దగా సమస్య ఉండక పోవచ్చు. 4. ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంటు ప్రమోషన్లలో నిష్పత్తి ప్రస్తుతం 70:30 ఉంది. అంటే 70 శాతం పదోన్నతి, 30 శాతం డైరెక్టు రిక్రూట్‌మెంట్. దీని వల్ల బీఎడ్ అభ్యర్థులకు పోస్టులు తక్కువ కావడమే కాకుండా సంస్థలో %జఱశ్రీఱఎ% దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే కొన్ని గురుకులాల్లో లాగా ఈ నిష్పత్తిని 50:50 లాగా సర్వీసు రూల్స్‌ను మారిస్తే



అందరికీ లాభమైతది. 5. చాలా కాలంగా ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రిక్రూట్‌మెంట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆగి పోయింది. వీళ్లను ఎంత అర్థంటుగా రిక్రూట్ చేస్తే (ప్రతి స్కూల్‌కు ఒకరు) అంత మంది తెలంగాణ బిడ్డలు సృజనాత్మకంగా,ఆరోగ్యంగా తయారవుతారు. 6. పాఠశాలల్లో మానసిక నిపుణులను (కౌన్సిలర్లు) ను నియమిస్తే తప్పకుండా విద్యార్థులపై ఒత్తిడి తగ్గి ఆత్మహత్యలు గణనీయంగా తగ్గే అవకాశముంది. 7. డీఎస్సీ 2008 అభ్యర్థులు న్యాయం కోసం తొక్కని గడప లేదు.

# గురుకుల జూనియర్ లెక్చరర్ల ఎంపిక జాబితా విడుదల



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీల్లో 1924 జూనియర్ లెక్చరర్ పోస్టులకు నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. సర్టిఫికెట్ వెరిఫి,కేషన్ అనంతరం ఈ ఫలితాలను గురుకుల నియామక బోర్డు గురువారం విడుదల చేసిం ది.డిగ్రీ కాలేజీల్లో 793 అధ్యాపకుల ఉద్యోగ రాత పరీక్ష ఫలితాలను బుధవారం విడుదల చేసిన అధికారులు.. తాజాగా జేఎల్ పోస్టులకు ఎంపికైన వారి ప్రాథమిక జాబితాను సబ్జెక్టుల వారీగా విడుదల చేశారు. ఈ జాబితాలను ట్రిబ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. జేఎల్ రాత పరీక్షలను గతేడాది ఆగస్టు 3 నుంచి 23 వ తేదీ వరకు నిర్వహించిన విషయం తెలిసిందే. దివ్యాంగుల కేటగిరీ ఫలితాలు త్వరలోనే విడుదల కానున్నాయి. గురుకుల జూనియర్ లెక్చరర్ల జాబితా కోసం అనే వెబ్‌సైట్‌ను లాగిన్ అవ్వండి.

# ఇండ్లు కూల్చివేస్తే.. మరో ఇళ్లు కట్టివ్వాలి




**న్యూఢిల్లీ:** గత ఏడాది కాలం నుంచి ఒకవేళ ఎక్కడైనా కేంద్ర ప్రభుత్వం ఇండ్లను కూల్చివేస్తే వారికి పీఎం ఆవాస్ యోజన కింద కొత్త ఇండ్లను కేటాయించాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఇవాళ డిమాండ్ చేసింది. ఢిల్లీ మంత్రి అతిషి ఇవాళ మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సర్కారుకు చెందిన ఏజెన్సీలు గత ఏడాది నుంచి అనేక చోట్ల ఇండ్లను కూల్చివేశాయని అన్నారు. డీడీఏ, ఏఎస్ఐ, రైల్వేస్ లాంటి సంస్థ కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాయన్నారు. సిల్కియారా టన్నెల్ రెస్క్యూ బృందంలో పాల్గొన్న ఓ ర్యాట్ హోల్ మైనర్ ఇంటిని బుధవారం డీడీఏ అధికారులు కూల్చివేశారని, అతనికి కొత్త ఇంటిని కట్టి ఇవ్వాలని మంత్రి డిమాండ్ చేశారు. ర్యాట్ హోల్ మైనర్‌కు కొత్త ఇళ్లు కేటాయిస్తామని గవర్నర్ చెప్పారని, దాన్ని స్వాగతిస్తున్నామని, అయితే గత ఏడాది నుంచి ఇండ్లు కోల్పోయిన వారికి కూడా కొత్త ఇండ్లను ప్రధాని ఆవాస్ యోజన కింద ఇవ్వాలని మంత్రి కోరారు. ఖాజూరి ఖాస్ ఏరియాలో ఉన్న ర్యాట్ హోల్ మైనర్ వకీల్ హసన్ ఇంటిని ఢిల్లీ డెవలప్మెంట్ అథారిటీ కూల్చివేసింది. ఆ డ్రైవ్ సమయంలో అనేక మంది ఇండ్లను కూడా కూల్చివేశారు. ఇళ్ల కూల్చివేసిన సమయంలో ఆ మైనర్ తన భార్యా పిల్లలతో కలిసి రోడ్డుపై ఉండిపోయాడని, పొరుగు ఇంటి వాళ్ల అతని ఆహారం అందజేసినట్లు మంత్రి తెలిపారు.

# వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా




**కలెక్టరేట్ :** రెండు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు గురువారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఆందోళనలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాచర్ల మల్లేశం, కొప్పుల శంకర్ పాల్గొని మాట్లాడారు. కార్మికులకు వేతనాలు పెంచడంతోపాటు ప్రతి నెలా క్రమం తప్పకుండా విడుదల చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు నేడు కార్మికుల పక్షాన మాట్లాడడం లేదని విమర్శించారు. జీవో నెంబర్ 51 ప్రకారం రూ.9,500 వేతనం మంజూరు చేయాల్సి ఉండగా, తక్కువ విడుదల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నామమాత్రపు జీతాలతో తమ కుటుంబాల పోషణ కష్ట సాధ్యమవుతుందన్నారు. కార్మికులకు ప్రతి ఏటా పంపిణీ చేయాల్సిన బట్టలు, కొబ్బరినూనె, సబ్బులు, గ్లౌజులు, పనిముట్లు, ఇతర భద్రతా పరికరాలు సత్వరమే అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘ నాయకులు వడ్లూరి లక్ష్మీనారాయణ, శనిగరపు కొమురయ్య, ఏ రవీందర్‌రావు పాల్గొన్నారు.

# మాల్‌లో మరో మహిళతో కనిపించిన భర్త.. భార్య ఏం చేసిందంటే?



**న్యూఢిల్లీ:** ఒక మహిళ భర్త మాల్‌లో మరో మహిళతో కలిసి కనిపించాడు. దీంతో అతడి భార్య రెచ్చిపోయింది. మాల్‌లో అంతా చూసు ్తుండగా భర్త చెంపపై కొట్టింది.ఆ తర్వాత భర్త ప్రియురాలి జుట్టు లాగడంతో ఆమె కింద పడింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. భర్త మరో మహిళతో కలిసి షాపింగ్ మాల్‌లో ఉండటం అతడి భార్య కంటపడింది. వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం ఉందని ఆమె అనుమానించింది. దీంతో ఆ మహిళ ఆగ్రహంతో భర్త చెంపపై కొట్టింది. ఆ తర్వాత తన బ్యాగ్ తీసుకుని అక్కడి నుంచి బయటకు వెళ్లసాగింది. మధ్యలో భర్త ప్రియురాలిగా అనుమానించిన మహిళ జుట్టును గట్టిగా లాగింది.

దీంతో ఆమె కింద పడగా, పైకి లేచేందుకు ఆ వ్యక్తి సహకరించాడు. అనంతరం వారిద్దరూ కలిసి ఆ షాపింగ్ మాల్ నుంచి బయటకు వెళ్లిపోయారు.కాగా, ఆ సమయంలో అక్కడ ఉన్న ఒక వ్యక్తి ఈ సంఘ టనను తన మొబైల్‌లో రికార్డ్ చేశాడు. ఎక్స్ ( ట్విట్టర్) యూజర్ పోస్ట్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందించారు. కొందరు ఫన్నీగా కామెంట్లు చేశారు.

# ఆకట్టుకుంటున్న రెయిన్‌బో పానీపూరి స్టాల్..ఎక్కడంటే..!



**హైదరాబాద్ :**దేశీ స్నాక్ అనగానే ముందుగా పానీపూరి అందరికీ గుర్తుకొస్తుంది. పానీపూరి మనలో చాలా మందికి ఫేవరెట్ స్ట్రీట్ ఫుడ్ అనడంలో సందేహం లేదు. ఇక గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఓ వీధి వ్యాపారి పానీపూరికి వినూత్న ట్విస్ట్ ఇస్తూ ఆకట్టుకుంటున్నాడు. బ్లాక్, పింక్, యల్లో షేడ్స్‌లో పోస్ట్ చేశారు.

## ఏఐతో కొలువుల కోత తప్పదు
### : ఇన్ఫోసిస్ ఎగ్జిక్యూటివ్ కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ :**2022 నవంబర్‌లో చాట్‌జీపీటీని ఓపెన్‌ఏఐ లాంచ్ చేసినప్పటి నుంచి జనరేటివ్ ఏఐ పట్ల టెక్ ప్రపంచంలో హాట్ డిబేట్ సాగుతోంది. ఈ టెక్నాలజీ ప్రజల జీవితాలను మెరుగు పరుసు ందని, ఉత్పాదకత పెరుగుతుందని కొందరు చెబుతుండగా, న్యూ టెక్నాలజీతో ఉద్యోగాలు కనుమరుగవుతాయని మరికొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక ఇన్ఫోసిస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ జనరేటివ్ ఏఐ ప్రభావంపై బాంబు పేల్చారు. ఈ టెక్నాలజీతో మనుషులు చేసే ఉద్యోగాలపై వేటు తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ రాకతో భవిష్యత్‌లో కంపెనీలు తక్కువ సంఖ్యలో ఉద్యోగులను నియమి ంచుకు ంటాయని చెప్పారు. జనరేటివ్ ఏఐ వంటి న్యూ టెక్నాలజీస్‌తో రాబోయే రోజుల్లో కంపెనీలకు కొద్దిమంది ఉద్యోగులు సరిపోతారని, ఫలితంగా హైరింగ్ కుచించుకుపోతుందని ఇన్ఫోసిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, కో హెడ్ (డెలివరీ) సతీష్ హెచ్‌సీ చెప్పారు.మూడు నుంచి ఐదేండ్లలో క్రమంగా ఈ పరిస్థితి నెలకొంటుందని అన్నారు. జనరేటివ్ ఏఐ వంటి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్‌ను వినియోగించడం ప్రారంభిస్తుండటంతో అవి మరింత మెరుగైన సంస్థలుగా ఎదుగుతాయని, ఫలితంగా సంప్రదాయ ఉద్యోగాల అవసరం వాటికి ఏమాత్రం ఉండదని స్పష్టం చేశారు. ఏఐతో కొలువుల కోత తప్పదనే ఆందోళన నడుమ స్వీడిష్ ఫిన్‌టెక్ కంపెనీ క్లార్నా 700 మంది ఉద్యోగులను తొలగించింది. ఏఐతో ఈ ఉద్యోగాలను రీప్లేస్ చేశామని కంపెనీ వెల్లడించింది.

## స్మార్ట్ ఏఐ, 4కే వీడియో
### రికార్డింగ్‌తో ఒప్పో ఎఫ్25 ప్రొ 5జీ లాంచ్..ధర ఎంతంటే..!



**న్యూఢిల్లీ :**భారత్ మార్కెట్లో మధ్యశ్రేణి స్మార్ట్‌ఫోన్ల పోర్ట్‌పోలియోను విస్తరిస్తున్న ఒప్పో లేటెస్ట్‌గా ఒప్పో ఎఫ్25 ప్రొ 5జీ లాంచ్ చేసింది. 4కే వీడియో రికార్డింగ్, వివిడ్ బోర్డర్‌లెస్ డిస్‌ప్లే, మెరుగైన ఫొటోగ్రఫీ కోసం స్మార్ట్ ఏఐ ఫీచర్స్ వంటి పలు అధునాతన ఫీచర్స్‌తో న్యూ స్మార్ట్‌ఫోన్ కస్టమర్ల ముందుకొచ్చింది. పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్‌తో స్లిమ్, లైట్‌వెయిట్, డ్యూరబుల్ స్మార్ట్‌ఫోన్‌గా ఈ డివైజ్ ఆకట్టు కుంటుందని కంపెనీ చెబుతోంది. ఇక ఒప్పో ఎఫ్25 ప్రొ 5జీ పవర్‌ఫుల్ మీడియాటెక్ డైమెన్సిటీ 7050 చిప్‌సెట్, 6.7 ఇంచ్ అమోల్డ్ డిస్‌ప్లే, సూపర్‌ఫాస్ట్ 100డబ్ల్యూ చార్జింగ్ సపోర్ట్ వంటి ఫీచర్లను కలిగిఉంది.ఇక ఒప్పో ఎఫ్25 ప్రొ 5జీ అండ్రాయిడ్ 14 ఆధారిత కలర్‌ఓఎస్ 14పై రన్ అవుతుంది. మెరుగైన సేఫ్టీ, ప్రైవసీ కోసం అప్‌గ్రేడెడ్ టెక్నాలజీ, యూజర్ ఫ్రెండ్లీ టూల్స్‌తో పాటు ఈ ఓఎస్ స్మార్ట్ ఏఐ ఫీచర్లను కలిగిఉంది. ఇక ఒప్పో ఎఫ్25ప్రొ 5జీ 128జీబీ రూ. 23,999, 256జీబీ రూ. 25,999కి అందుబాటులో ఉంటుంది. మార్చి 5 నుంచి స్టోర్స్‌లో లభించనున్న ఈ డివైజ్ ఒప్పో ఈ-స్టోర్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌పై అందుబాటులో ఉండనుంది.

## లేఆఫ్స్ ప్రకటించిన గేమింగ్ కంపెనీ
### : 670 మంది ఉద్యోగులపై ఈఏ వేటు



**న్యూఢిల్లీ :**అతిపెద్ద గేమింగ్ కంపెనీల్లో ఒకటైన ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ లేఆఫ్స్ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా తమ ఉద్యోగుల్లో 5 శాతం మందిని తొలగిస్తున్నట్టు ఈఏ వెల్లడించింది. ప్రభావిత ఉద్యోగులకు ఇప్పటికే ఈమె యిల్స్‌లో సమాచారం అందించారు. ఈఏకు ప్రపంచ వ్యాప్తంగా 13,400 మంది ఉద్యోగు లుండగా, వారిలో 600 మందికి పైగా కొలువులను కోల్పోనున్నారు.బ్లాగ్ పోస్ట్‌లో కంపెనీ లేఆఫ్స్ సమాచారం వెల్లడించింది. ఉద్యోగులకు కంపెనీ సీఈవో ఆండ్రూ విల్సన్ పంపిన ఈమెయిల్‌ను బ్లాగ్ పోస్ట్ షేర్ చేసింది. వ్యాపార ప్రయోజనాల కోసం కంపెనీ పలు మార్పులు చేపడుతున్నదని, ఈ మార్పుల్లో భాగంగా పలు గేమ్స్‌ను రద్దు చేయడంతో పాటు కంపెనీలో 5 శాతం ఉద్యోగులను తొలగించనున్నట్టు ఈ మెయిల్‌లో సీఈవో స్పష్టం చేశారు.కంపెనీకి విశేషమైన సేవలందించిన పలువురు ఉద్యోగులకు ఈ సంక్లిష్ట నిర్ణయం బాధాకరమని, కంపెనీ చేపట్టిన మార్పుల్లో ఇది అత్యంత సంక్లిష్ట నిర్ణయమని వివరించారు. కాగా, వచ్చే త్రైమాసికం నాటికి లేఆఫ్స్ పూర్తవుతాయని, బాధిత ఉద్యోగులకు కంపెనీ బాసటగా నిలుస్తుందని, వారికి మరోచోట అవకాశం దక్కేలా సహకరిస్తుందని కంపెనీ పేర్కొంది.

## హైదరాబాద్‌లో అపర కుబేరుడు..
### ఐడీసీని సందర్శించిన బిల్ గేట్స్



**న్యూఢిల్లీ :** మైక్రోసాఫ్ట్ కో-ఫౌండర్ బిల్ గేట్స్.. హైదరాబాద్‌లోని ఇండియా డెవల ప్‌మెంట్ సెంటర్(ఐడీసీ)ని సందర్శించారు. ఈ సందర్భంగా భారత్‌కు చెందిన పలువురు ఇంజినీర్లు, మైక్రోసాఫ్ట్ ఐడీసీ ఎండీ రాజీవ్ కుమార్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గేట్స్ మాట్లాడుతూ..కృత్రిమ మేధస్సు పవర్‌గా భారత్ మారబోయే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. 1998లో హైదరాబాద్‌లో సంస్థ ఐడీసీ సెంటర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే.

ఇటీవల 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన ఈ సెంటర్‌లో పరిశోధన, ఇంజినీరింగ్, డెవలప్‌మెంట్‌లో కీలక పాత్ర పోషిం చిందని, ముఖ్యంగా అజూర్, విండోస్, ఆఫీస్, బింగ్, కోపిలాట్, ఏఐ అప్లికేషన్స్‌లో ప్రపం చస్థాయి ఉత్పత్తులను మార్కెట్‌కు అందించిందని కుమార్ తెలిపారు. ఇటీవల భారత పర్యట నకు వచ్చిన మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల కూడా కృత్రిమ మేధస్సుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాదిలో 75 వేల మంది మహిళా డెవలపర్లకు ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు కూడా.

## కొలెస్ట్రాల్‌ను తగ్గించే ఆహార పదార్థాలివే..!



**హైదరాబాద్:**ప్రతి ఒక్కరి శరీరంలో మంచి, చెడు కొలెస్ట్రాల్ ఉంటుంది. శరీరం విటమిన్లను జనరేట్ చేసేందుకు, శరీరం సజావుగా పనిచేసేందుకు ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ అవసరం. చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరిగితే హృద్రోగ ముప్పు పొంచిఉంటుంది. దీర్ఘకాలం, ఆరోగ్యంగా జీవించేందుకు ఆహారం, వ్యా యామం కీలకం.చెడు కొలెస్ట్రాల్‌కు చెక్ పెట్టేందుకు తీసుకోవాల్సిన ఆహార పదార్థాల జాబితాను పరిశీలిస్తే వెల్లుల్లి ముందువరసలో నిలుస్తుంది. వెల్లుల్లి కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను తగ్గించడమే కాకుండా బీపీని కూడా నియంత్రిస్తుంది. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే పదార్థం లివర్‌లో కొలెస్ట్రాల్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఇక కొలెస్ట్రాల్‌ను కరిగించే మరో దివ్యౌషధం పసుపు. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పదార్థాలను కలిగిఉండటంతో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి చేస్తుంది.

# రిలయన్స్, డిస్నీ మధ్య భారీ డీల్..
## రూ.70వేల కోట్లతో కొత్త సంస్థ

**న్యూఢిల్లీ :** వాల్ట్ డిస్నీ కో, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య భారీ డీల్ కుదిరింది. దీని ప్రకారం ఇరు సంస్థలు దేశంలోని తమ మీడియా కార్యకలాపాలను ఒక్కటి చేస్తున్నాయి. ఈ మేరకు ఒప్పందాలనూ బుధవారం ఆయా కంపెనీలు ప్రకటించాయి. విలీన సంస్థ విలువ రూ.70,352 కోట్లు (8.5 బిలియన్ డాలర్లు)గా ఉంటుందని అంచనా. కొత్త కంపెనీలో రిలయన్స్, దాని అనుబంధ సంస్థలకే మెజారిటీ వాటా దక్కనున్నది. 63.16 శాతం ఉంటుందని ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో రిలయన్స్, డిస్నీ పేర్కొన్నాయి.డిస్నీకి మిగతా 36.84 శాతం వాటా ఉండనున్నది. ఇక ఇందులో రెండు స్ట్రీమి ంగ్ సర్వీసులు, 120 టెలివిజన్ చానల్స్ ఉంటాయి. ఈ క్రమంలో అతిపెద్ద ఓటీటీ సబ్‌స్క్రైబర్లున్న సంస్థగా కూడా రిల యన్స్, డిస్నీల విలీన సంస్థే నిలువనున్నది. కాగా, జీ-సోనీ రూ.80,000 కోట్ల డీల్ విఫలమైన నేపథ్యంలో దేశీయ మీడియా ఇండస్ట్రీలో రిలయన్స్-డిస్నీ డీల్ ప్రాముఖ్యతను సంతరి ంచుకున్నది. ఇక విలీన సంస్థకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్




అధినేత ముకేశ్ అంబానీ భార్య నీతా అంబానీ చైర్‌పర్సన్‌గా ఉండనున్నారు. డిస్నీ మాజీ ఉన్నతోద్యోగి ఉదయ్ శంకర్ వైస్ చైర్మన్‌గా ఉంటారు.రూ.11,500 కోట్ల పెట్టుబడులుజాయింట్ వెం చర్‌లో దాదాపు రూ. 11,500 కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది. సోనీ, నెట్‌ఫ్లిక్స్ వంటి ఇతర ప్రత్యర్థి సంస్థల నుంచి మార్కెట్‌లో ఎదురయ్యే గట్టి పోటీని తట్టుకునేందుకు ఇది అవసరమని కూడా రిలయన్స్ భావిస్తున్నది. నిజానికి ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో డిస్నీప్లస్‌హాట్‌స్టార్ పెయిడ్ సబ్‌స్క్రైబర్లు తగ్గిపోయారు. 5.5 కోట్ల నుంచి 4 కోట్లకు దిగజారారు. అయితే ఆయా క్రీడల ప్రత్యక్ష ప్రసారాల హక్కులను జియో సినిమా గెల్చుకోవడమే ఇందుకు కారణం.ఈ నేపథ్యంలో తాజా డీల్‌తో ఇరు సంస్థలు ఏకమవుతుండటం ఆయా యాజమాన్యాలకు కొత్త జోష్‌నిస్తున్నది. ప్రస్తుతం రిలయన్స్ మీడియా వెంచర్స్ అన్నీ నెట్‌వర్క్ 18లోనే ఉన్నాయి. టీవీ18 న్యూస్ చానల్స్, కలర్స్ బ్రాండ్‌లో నడుస్తున్న చానల్స్, ఇతర స్పోర్ట్స్ చానళ్లూ ఇందులోనే ఉన్నాయి. సీఎన్‌బీసీ/సీఎన్‌ఎన్‌న్యూస్, మనీ కంట్రోల్.కామ్, బుక్‌మైషో, ఇతర మ్యాగజైన్లూ నెట్‌వర్క్ 18లో భాగమే. అలాగే రిలయన్స్‌కు వేరుగా జియోస్టూడియోస్ పేరుతో ఓ సినీ ప్రొడక్షన్స్ విభాగం కూడా ఉన్నది. స్టాక్ మార్కెట్ నమోదిత కేబుల్ పంపిణీ కంపెనీలైన డెన్, హాథవేల్లోనూ రిలయన్స్‌కు మెజారిటీ వాటాలున్న సంగతి విదితమే.

# హఠాత్ అమ్మకాలతో స్టాక్ మార్కెట్ అతలాకుతలం..
## కరిగిన రూ.6 లక్షల కోట్ల సంపద

**ముంబై :** హఠాత్ అమ్మకాలతో బుధవారం స్టాక్ మార్కెట్ అతలాకుతలమయ్యింది. బీఎస్‌ఈ సెన్సెక్స్ 790 పాయింట్లు పతనమై 72,305 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఇది 873 పాయింట్లు నష్టపోయి 72,222 పాయింట్లను తాకింది. ఇదే బాటలో ఎన్ఎస్ఈ నిఫ్టీ 247 పాయింట్లు నష్టపోయి 21,951 పాయింట్ల వద్ద నిలిచింది. ఫిబ్రవరి డెరివేటివ్ సిరీస్ గురువారం ముగియనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు భారీ అమ్మకాలకు పాల్పడ్డారని, ఆసియా మార్కెట్లు బలహీనంగా ట్రేడ్‌కావడం, యూఎస్ డౌ ఫ్యూచర్లు నెగిటివ్‌లో కొనసాగడంతో పెద్ద ఎత్తున లాభాల స్వీకరణ జరిగిందని మెహతా ఈక్విటీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సి చెప్పారు.అలాగే యూఎస్ ఫెడ్ వడ్డీరేట్ల బాటను నిర్దేశించే అక్కడి వ్యక్తిగత వినియోగ, వ్యయ గణాంకాలు వెల్లడికానున్నందున, ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు వెనుకడుగు వేశారన్నారు.ఆసియాలో సియోల్ లాభపడగా, టోక్యో, షాంఘై, హాంకాంగ్‌లు తగ్గాయి. యూరప్ మార్కెట్లలో జర్మనీ డాక్స్ సూచి స్వల్పంగా లాభపడగా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇండెక్స్‌లు నష్టాలతో ముగిసాయి. ఎఫ్‌పీఐలు రూ.1,879 కోట్ల విలువైన షేర్లను నికరంగా విక్రయి



ంచినట్టు మార్కెట్ గణాంకాలు వెల్లడించాయి.పవర్‌గ్రిడ్ టాప్ లూజర్‌సెన్సెక్స్ షేర్లలో అన్నింటికంటే అధికంగా పవర్‌గ్రిడ్ 4.43 శాతం పతనమయ్యింది. ఇండెక్స్ హెవీవెయిట్ రిలయన్స్ ఇండస్ట్రీస్ 2 శాతం క్షీణించి ఇండెక్స్ 185 పాయింట్లు కోల్పోవడానికి కారణమయ్యింది. మారుతి, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, విప్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏషి యన్ పెయింట్స్, టాటా స్టీల్, రిలయన్స్, టైటాన్ షేర్లు సైత ం 1-2 శాతం మధ్య క్షీణించాయి. మరోవైపు హిందుస్థాన్ యూనీలీవర్, ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, భారతి ఎయిర్‌టెల్‌లు స్వల్ప లాభాలతో ముగిసాయి.బీఎస్‌ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.94 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.82 శాతం చొప్పున తగ్గాయి. రంగాలవారీగా చూస్తే అన్నింటికంటే అధికంగా యుటిలిటీస్ ఇండెక్స్ 2.82 శాతం పడిపోయింది. ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 2.19 శాతం, రియల్టీ 2.12 శాతం, టెలికం సూచి 1.92 శాతం, సర్వీసెస్ ఇండెక్స్ 1.89 శాతం, కమోడిటీస్ సూచి 1.85 శాతం మేర తగ్గాయి. బీఎస్ఈలో లిస్టయిన షేర్లలో 2,863 షేర్లు నష్టపోగా, 881 షేర్లు లాభపడ్డాయి.వొడాఫోన్ ఐడియా 14 శాతం డౌన్‌టెలికం కంపెనీ వొడాఫోన్ ఐడియా ప్రకటించిన భారీ నిధుల సమీకరణ ప్రణాళికను ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను మెరుగు పర్చక పోవడంతో ఆ షేరు 14 శాతం పతనమై రూ.13.65 వద్ద ముగిసింది. రూ.20,000 కోట్లు ఈక్విటీగానూ, రూ.25,000 కోట్లు రుణపత్రాల జారీద్వారానూ సమీకరిం చనున్నట్టు వొడాఫోన్ ఐడియా వెల్లడించిన సంగతి తెలిసిందే. పేటీఎం బ్రాండ్‌తో వ్యాపారం చేస్తున్న ఒన్97 కమ్యూనికేషన్స్ 5 శాతం పడిపోయి లోయర్ సర్క్యూట్ వద్ద నిలిచింది.

# సీ4ఐఆర్ ఆరోగ్యరంగంలో మైలురాయి
## లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం అవతరించింది

**హైదరాబాద్ :** రాష్ట్రంలో నాలుగో పారిశ్రామిక విప్లవం(సీ4ఐఆర్)తో ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్య సాంకేతికత రంగంలో సరికొత్త మైలురాయిని నిర్దేశిస్తున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సులో భాగంగా బుధవారం జరిగిన 'వరల్డ్ ఎకనమిక్ ఫోరం తెలంగాణ సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్(సీ4ఐఆర్)ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధిని సాధించినప్పటికీ, ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, దీనిని దృష్టిలో పెట్టుకొని వారికి మెరుగైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెపారు.మరోవైపు, సీ4ఐఆర్ ద్వారా రాష్ట్రం మూడు ప్రధానమైన అంశాలపై దృష్టి సారించిందని, వీటిలో జీవనోపాధి, అభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను అందించడం, ప్రజలకు కచ్చితమైన వైద్య సదుపాయాలను కల్పించేందుకుగాను హెల్త్ ప్రొఫైలింగ్, క్లినికల్ రిజిస్ట్రీని రూపొ ందించడంతో త్వరితగతిన వైద్యాన్ని అందించేందుకు వీలు పడనున్నదన్నారు. అంతేకాకుండా ఆర్అండ్‌డీతోపాటు తయారీ, హెల్త్‌టెక్‌లో 10 వేలకు పైగా కొత్త ఉద్యోగావకాశాలను సృష్టిం చడం, 20-25 కంపెనీలు, స్టార్టప్‌లను అభివృద్ధి చేయడం, విభిన్నమైన ఆలోచనలను రూపొందించడం వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు.లైఫ్ సైన్స్‌లో 50 వేల విద్యార్థులకు శిక్షణవచ్చే ఐదు నుంచి ఆరేండ్లలో రాష్ట్రంలో 50 వేల మంది పట్టభద్రులకు లైఫ్ సైన్స్ రంగంలో శిక్షణ ఇవ్వనున్నట్లు శ్రీధర్ బాబు ప్రకటించారు. లైఫ్ సైన్సెస్ రంగానికి భవిష్యత్తు ఉంటుందన్న అంచనాతో ముందుకు సాగుతున్నట్లు, త్వరలో పైలెట్ బ్యాచ్‌ను ప్రారంభించబోతున్నట్లు




తెలిపారు. రెండు ప్రత్యేక కోర్సులైన మెడికల్ కెమిస్ట్రీ, అనలిటికల్ కెమిస్ట్రీ విభాగాల్లో క్లినికల్ రిజిస్ట్రీని కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఇక రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు బయో ఏషియా బుధవారంతో విజయవంతంగా ముగిసింది.

# పవన్‌ను నమ్ముకుంటే.. కుక్క తోక పట్టుకుని గోదారి ఈదినట్టే..
## జెండా సభపై పేర్ని నాని సెటైర్లు

**హైదరాబాద్**పవన్ కళ్యాణ్, చంద్రబాబుకు ఎందుకు ఓటెయ్యాలని ఏపీ మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పడం లేదని.. మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేస్తారో కూడా చెప్పడం లేదని అన్నారు. తాడేపల్లిగూడెంలో టీడీపీ-జనసేన పార్టీలు సంయుక్తంగా బుధవారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పేర్ని నాని మండిపడ్డారు. జెండా సభను జగన్‌ను తిట్టడానికే పెట్టినట్టు ఉందని ఎద్దేవా చేశారు. జగన్‌పై టన్నుల సమాచారం ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు.పవన్ కళ్యాణ్ ఉడత ఊపులకు, పిట్ట బెదిరింపులకు ఎవరూ లొంగరని పేర్ని నాని వార్నింగ్ ఇచ్చారు. సీఎం జగన్ దగ్గర బేరాలు ఉండవమ్మా.. పవన్‌కు చేతనైంది చేసుకోవచ్చు అని సవాలు విసిరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా 24 సీట్లు జనసేనకు కేటాయించిన దానిపై నిన్నటి మీటింగ్‌లో పవన్ కళ్యాణ్ వివరణ ఇచ్చారు. దానిపై కూడా పేర్ని నాని సెటైర్



వేశారు. 24 తీసుకుంటే గాయత్రి మంత్రం అయితే.. 10 తీసుకుంటే దశావతారం.. 9 తీసుకుంటే నవగ్రహాలు, 8 తీసుకుంటే అష్టదిక్కులు, 7 తీసుకుంటే సప్తరుషులు అని చెప్పొచ్చని ఎద్దేవా చేశారు. నువ్వు ఎన్ని సీట్లు తీసుకుంటే మాకెంటి బాధ అని పవన్‌ను ఉద్దేశించి అన్నారు. చంద్రబాబు దగ్గర టికెట్లు అమ్ముకొని కథలు చెబుతున్నారని విమర్శిం చారు. తాడేపల్లిగూడెం మీటింగ్‌లో పవన్ కళ్యాణ్ తనను తాను వామనుడిలా పోల్చుకుని.. శిబి చక్రవర్తిలా జగన్‌ను అధఃపాతాళానికి తొక్కేస్తానని వ్యాఖ్యానించారు. దీనిపైనా పేర్ని నాని తనదైన శైలిలో స్పందించారు. పురాణాల్లో పవన్‌ను పోల్చాలంటే శల్యుడి పాత్ర ఒక్కటే ఉందని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ వామనుడు కాదు.. శల్యుడు, శిఖండిలాంటి వాడు అని ఎద్దేవా చేశారు. పార్టీని, పార్టీ నేతలు అందర్నీ శల్యుడిలా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. జగన్‌ను కాదు.. చంద్రబాబునే పవన్ పాతాళానికి తొక్కు తారని విమర్శించారు. చంద్రబాబును పాతాళానికి తొక్కితేనే రాష్ట్రంలోని పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే వైఎస్ వివేకా హత్య జరిగిందని పేర్ని నాని గుర్తు చేశారు. అప్పుడు .. అప్పుడు జగన్‌పై కేసు కాదు కదా.. నింద కూడా ఎందుకు మోపలేదని ప్రశ్నించారు.

## ఆరుగాలం కష్టం బుగ్గిపాలు.. తానూర్ లో శనగ పంటకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు




**తానూర్ ఫిబ్రవరి29 నిర్మల్** జిల్లా తానూర్ మండల కేంద్రానికి చెందిన షేక్ ఖదీర్ అనే రైతుకు చెందిన శనగ పంటను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. 3ఎకరా ల్లో వేసిన శనగ పంటనునూర్పిడి కోసం కుప్ప వేసి ఉంచగా రాత్రి సమయంలో దగ్ధం చేసినట్లు భాధితుడు షేక్ ఖదీర్ ఆవేదన వ్యక్తం చేశారు 35కుంటాళ్ళా వరకు శనగ పంట దిగుబడి వచ్చేదన్నారు. కాలిపోవటంతో ఆయనకు 2 లక్షలు నష్టం జరిగిందని రైతు వాపోయాడు. తానూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఎస్ లోకం సందీప్ ఘటన స్థలానికి చేరుకుని పంట వివరాలు అడిగి తెలుసుకోగా నిందితులను పట్టుకొని తగిన న్యాయం చేయాలని బాధితుడు పోలీసులకు వేడుకున్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు



**సుజాత నగర్ ఫిబ్రవరి,29:** ఖమ్మం పట్టణంలో మధురానగర్ 14వ డివిజన్లో చిత్తూరు సింహాద్రి యాదవ్ నూతన గృహప్రవేశ వేడుకలో హాజరైన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు వారితోపాటు ఈ వేడుకలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెట్టెల సైదుబాబు యాదవ్,14వ డివిజన్ కార్పొరేటర్ కురాకుల వల రాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు రాచబంటి నాగరాజు యాదవ్,పోదల సతీష్ యాదవ్,చింతలచెరువు, కోటేశ్వరావు, కుమ్మ రోశయ్య,సత్తి వెంకన్న యాదవ్ మరియు యాదవ సంఘం ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## సిపిఐఎంఎల్ మాస్ లైన్ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి




**కొత్తగూడెం, జూలూరుపాడు ఫిబ్రవరి 29:** మార్చి మూడు నాలుగు ఐదు తేదీల్లో ఖమ్మం లో జరుగుతున్న సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, పిసిసి సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ ఆర్ఐ,మూడు విప్లవ పార్టీల విలీనమై, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏర్పాటు సందర్భంగా జరుగుతున్న జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ కోరారు. ఖమ్మంలో జరుగుతున్న జాతీయ మహాసభల ప్రచారంలో భాగంగా గురువారం కొత్తగూడెం రైటర్ బస్తీలో కార్మికులతో ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో నేడు ఉన్న నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా సిద్ధాంతం రూపొందించుకొని సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఏర్పడుతుందని తెలిపారు. దేశంలో పెరుగుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలని మహాసభలో రూపొందించుకొని వర్గ రాజ్య స్థాపన కోసం కృషి చేసే లక్ష్యంలో భాగంగా జరుగుతున్న జాతీయ మహాసభలను కార్మికులు కర్షకులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు యదలపల్లి ఆజాద్, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు), జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు,జిల్లా కోశాధికారి పెద్దబోయిన సతీష్, పార్టీ డివిజన్ నాయకులు బానోత్ ధర్మ, మండల కార్యదర్శి గుగులోత్ రామచందర్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు యం రాజశేఖర్, కార్మికులు కరుణ, కృష్ణ, రాజేశ్వరి, నరసింహ, సంధ్య, భగవాన్, దేవి, విజయ, పోసం, భూషణం,అరుణ,తదితరులు పాల్గొన్నారు.

## ముకమామిడి మినీ మేడారం జాతర ముగింపు



**ములకలపల్లి ,ఫిబ్రవరి 29 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజక వర్గంముల్కలపల్లి మండలంలోని ముకమామిడి గ్రామంలో గత 13 సంవత్సరాలుగా సేవలందిస్తున్న వనదేవతలైన సమ్మక్క సారలమ్మ



దేవాలయం లో ఈ నెల 27,28, 29 తేదీలలో జాతర నిర్వహిస్తున్న విషయం విదితమే. చివారిరోజైన నేడు 29వ తేదీన సమ్మక్క తల్లి గద్దె పూజ, ఎదుర్కొల్లు, సమ్మక్క తల్లి ని గద్దె కు తీసుకురావడం, అమ్మవార్లకు బోనాలు,మొక్కులు చెల్లించడం,గ్రామంలోని వీధులలో సమ్మక్క సారలమ్మ లను ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టారు. గురువారం నాడు మొక్కుల చెల్లింపు కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు. స్థానిక యువత స్వచ్చందంగా పాల్గొని అని కార్యక్రమాలు విజయవంతం చేయడానికి కృషి చేసినారు.

### అశ్వారావుపేట నియోజకవర్గం నుండి

# పార్లమెంటు అభ్యర్థి కి 50 వేల మెజారిటీ రావాలి

### రెవెన్యూ శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ములకలపల్లి ఫిబ్రవరి 29 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల కేంద్రం మల్లారం రోడ్ అత్తులూరి వెంకట్రావు పామాయిల్ తోటలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ లి అధ్యక్షత న జరిగిన అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఖమ్మం పార్లమెంటు ఎన్నికల సన్నాహక ముఖ్య కార్యకర్తల సమావేశం లో లిరాష్ట్ర మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాబోవు పార్లమెంటు ఎన్నికలలో అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కి 50 వేల మెజారిటీ రావాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామి ల మేరకు ఇప్పటికీ 4 గ్యారెంటీల లు అమలు చేసిందని మిగిలిన రెండు గ్యారెంటీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లి ఆధ్వర్యంలో త్వరలోనే అమలు చేస్తామన్నారు. లిఅశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ లి మాట్లాడుతూ నియోజకవర్గం లో ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉన్నారో పార్లమెంటు ఎన్నికలలో కూడా అదే విధంగా ఉండాలని కోరారు నియోజకవర్గం లో ప్రతి కార్యకర్త ను తాను కాపాడుకుంటానని అసెంబ్లీ ఎన్నికల అనంతరం సుమారు నియోజకవర్గం లో 200 వందల గ్రామలలో పర్యటించి కార్యకర్త లను కలుసుకున్నానని ఆయన గుర్తు చేసారు. కార్యక్రమం లో లిములకలపల్లి మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ సీనియర్ నాయకులు పేటేటి నరసింహారావు లి మండల కాంగ్రెస్ నాయకులు ఎంపీటీసీ తాటి తులసీ మాజీ పిసా ఎస్ చైర్మన్ ఛైర్మన్లు పర్వతనేని అమర్ నాథ్ కరుటూరి కృష్ణ సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు అనుమాల సత్యనారాయణ తమ్మిసెట్టి శ్రీను మాజీ సర్పంచ్ లు కారం సుధీర్ సున్నం సుధాకర్ సురభి రాజేష్ ఈర్ల సంజీవ్ పామర్తి కృష్ణ గిరి షబ్బీర్ అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోరంపల్లి చెన్నారావు నియోజకవర్గ మైనార్టీ యూత్ అధ్యక్షుడు జహీర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కటికనేని ఆదిత్య పాలకుర్తి సుమిత్ వెలకం వెంకట్ ఎం ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గుంట్రు సాయి అయిదు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు లిపొంగులేటి జారె తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం**




**దమ్మపేట ఫిబ్రవరి 29 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం, మల్లారం రోడ్ లో గల మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకటరామారావు పామాయిల్ తోట లో స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహిస్తున్న పార్లమెంటరీలి ఎలక్షన్స్ కు సంబందించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు మిత్రపక్ష పార్టీల నాయకుల సమావేశం లో ముఖ్య అతిధి గా హాజరై ప్రసంగి స్తున్నరాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖామా త్యులు " లిపొంగులేటి శ్రీనివాస రెడ్డి అయితే ఆరు గ్యారెంటీ ఇచ్చిన ప్రభుత్వం మాట తప్పం మడమితిప్పం అనే వాగ్దానాలతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క గ్యారెంటీన్ అమలు చేస్తామని.మమ్మల్ని గెలిపించిన ప్రతి కార్యకర్తకు వెన్నుదంటగా ఉంటామని ప్రజలే నా ఆశీర్వాదం అని చెప్పడం జరిగింది. తప్పుడు ప్రచారం చేస్తూ తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి బడ్జెట్ రాష్ట్రాన్ని 7 లక్షల అప్పుడు రాష్ట్రానికి మార్చిన బి ఆర్ఎస్ పార్టీ ఇప్పుడు మమ్మల్ని అడిగే ప్రసక్తే లేదని ఘాటుగా వాక్యాన్ని ఇచ్చారు.ఇందిరమ్మ రాజ్యం అంటే ఇచ్చిన మాటను నిలబెట్టే రాజ్యం అని మంత్రి పొంగులేటి ఖండించారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ 5 మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మిత్రపక్ష పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర ఆధ్వర్యం లో స్థానిక గాంధీనగర్ శ్రీ సత్య సాయి స్కూల్ విద్యార్థి మరియు విద్యార్థినులకు యూనిఫాం మరియు వాటర్ గ్లాస్ అందజేత...






**బూర్గంపాడు: ఫిబ్రవరి, 29 .** ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇంభద్ర సారపాక వారు స్థానిక గాంధీనగర్ లో గల శ్రీ సత్య సాయి స్కూల్ విద్యార్థి మరియు విద్యార్థినులకు లక్ష రూపాయలు విలువ చేసే రెండు జతల స్కూల్ యూనిఫాం మరియు మంచినీరు త్రాగుటకు వాటర్ గ్లాస్ లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యమానికి ఐటీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ప్రణవ్ శర్మ గారు మరియు ఐటీసీ హెచ్ ఆర్ హెడ్ రొ.శ్రీ శ్యాం కిరణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద్భంగా క్లబ్ ప్రెసిడెంట్ %తీఅ%. జయంత్ కుమార్ దాసు మాట్లాడుతూ అందరి శుభాకాంక్షలు తెలిపారు .
ఈ కార్యక్రమం ప్రస్తుత రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రో జయంత్ కుమార్ దాస్ మరియు సెక్రెటరీ కెవిఎస్ గోవిందరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రొ.శ్రీ చెంగల రావు, శివరాం కృష్ణన్, ప్రఫుల్ల,నాగ మల్లేశ్వర రావు, ప్రతాప్, సాయిరాం , చంద్ బాషా, మరదాన శ్రీనివాస రావు , ఏసోబు, బసప్ప రమేష్, సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి విచ్చేశారు. అదే విధంగా ఈ కార్య క్రమం లో రోటరాక్ట్ సభ్యులు నీలి మురలి, స్నేహ, భార్గవి పాల్గొన్నారు. స్కూల్ యాజమాన్యం ఐటీసీ రోటరీ ఇన్ భద్ర సారపాక వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క




**ములుగు** జిల్లా వెంకటపురం మండలం ఫిబ్రవరి 29 ఈ రోజు వేంకటా పూర్ మండలం బూర్గుపేట గ్రామానికి చెందిన బినవేని శ్రీలత ఆనందపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మీ మరియు ఆకులవారి పల్లి గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్ లు మరణించగా వారి కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు మాజీ కేంద్ర మంత్రి వర్యులు పొరిక బలరాం నాయక్ గార్లు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క



**ములుగు** ములుగు జిల్లా కేంద్రములో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు

## ఎయిడెడ్ టీచర్ సంఘము రాష్ట్ర నాయకులు మంత్రికొండా సురేఖ గారిని కలవడం జరిగింది




**ములుగు ఫిబ్రవరి 29** పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రివర్యులు వారిని హైదరాబాదులో కలిసి వారిని సన్మానించి ఎయిడెడ్ టీచర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వద్దకు ఎయిడెడ్ టీచర్స్ సమస్యలు వారి దృష్టికి తీసుకు వచ్చానని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులుశ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారి తెలియపరచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి కొండా సురేఖ గారు హామీ ఇచ్చారు మరియు తెలంగాణ ఎడిట్ టీచర్స్ గిల్డ్ డైరీ వాల్ క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ఎండి నజీరుద్దీన్ ప్రధాన కార్యదర్శి గీతాంజలి గారు ఎయిడెడ్ టీచర్స్ జాక్ కన్వీనర్ మాక్ తస్వీర్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నూతన బొడ్రాయి భూమి పూజ కార్యక్రమం



**ఫిబ్రవరి 29 వరంగల్ సిటీ** స్థానిక 32 డివిజన్ నందు నూతన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక ఆకారపు వీరలక్ష్మి గారి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణ సమీపంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు గ్రామ పెద్దలు మరియు బొడ్రాయి కమిటీతో పాటు స్థానిక ప్రజలు పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## మండలంలో 1,397 మంది రైతులకు సున్నా వడ్డీ రుణాలు మంజూరు



**అద్దంకి:** అద్దంకి మండలంలోని రైతులు ప్రభుత్వం అందించిన సున్నా వడ్డీ రుణాలను పంట సాగుకు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటకృష్ణ బుధవారం మీడియా ప్రకటన ద్వారా తెలియజేశారు. మండలం మొత్తం మీద ఖరీఫ్, రబీ సీజన్ లకు సంబంధించి 1,397 మంది రైతులకు 36 లక్షల 16 వేల 278 రూపాయలు సున్నా వడ్డీ రుణాలు మంజూరు అయినట్లు ఆయన పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా లక్ష రూపాయలు రుణం తీసుకొని సక్రమంగా చెల్లించిన రైతులకు సున్నా వడ్డీ అందజేయడం జరిగిందని వెంకటకృష్ణ తెలిపారు. ప్రభుత్వం నాలుగో విడత రైతు భరోసాను రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. రైతు భరోసా సహాయం పొందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వెంకటకృష్ణ తెలియజేశారు. పూర్తి వివరాలకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

## పదో తరగతి విద్యార్థినీలకు ప్యాడ్ లు బహుకరణ





ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలోని కాస్తూరీ భా గాంధీ విద్యాలయంలోని విద్యార్థినిలకు గురువారం ఉచితంగా ప్యాడ్ లను పంపిణీ చేశారు. విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ సంద్రపాటి విజయ కుమార్ ఆధ్వర్యంలో ఈ ప్యాడ్ లను అందజేశారు. ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రత్యేకాధికారి, ఉపాధ్యాయునిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జరగబోయే 2024 ఎన్నికలకు సిద్ధం కావాలి - ఏరిక్షన్ బాబు





**ఎర్రగొండపాలెం :** ఎర్రగొండపాలెంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ స్థాయి నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఏరిక్షన్ బాబు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు అలెర్ట్ గా ఉండలాని అన్నారు. అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వైసిపి వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నా ఒంగోలు ఆదిరెడ్డి





**ఎర్రగొండపాలెం :** ఎర్రగొండపాలెంకు చెందిన ఒంగోలు ఆదిరెడ్డి, కాయకాకుల సుబ్బయ్యలు వైసిపి వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి గూదూరి ఏరిక్షన్ బాబు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు పలువురు పార్టీలో చేరారని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు అంతేకాకుండా పార్టీలో చేరిన వారు రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలిపించుకొని చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో ప్రాజెక్టులు నిర్వీర్యం



**అద్దంకి:** అద్దంకి నియోజకవర్గంలో వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యంగా మారిందని బిజెపి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యద ర్శి శ్రీనివాసరావు గురువారం అద్దంకిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు. అద్దంకిలో భవనాసి రిజర్వాయర్ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని అన్నారు. దీనివలన రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని ఆయన పేర్కొన్నారు. కొరిసపాడు ఎత్తిపోతల పథకం నిర్వీర్యం అవడం వలన 15 గ్రామ పంచాయతీలలో రైతులకు నీరు అందని పరిస్థితి ఏర్పడిందని శ్రీనివాసరావు విమర్శించారు. మరొకవైపు తమ్మవరం రిజర్వాయర్ మరమ్మత్తులతో మూలన పడి ందని ఆయన ఆరోపించారు. ఓట్లు అడగడానికి వచ్చే నాయకులను ప్రజలు సమస్యల పై ప్రశ్నించాలని శ్రీనివాసరావు కోరారు.

## మహిళలతో జోరుగా సాగుతున్న తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారం



**కందుకూరు :** పట్టణంలోని 9వ వార్డు రెవెన్యూ కాలనీలో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకురాలు కే కుసుమకుమారి , మహిళా కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, చంద్రబాబు నాయుడుకి, ఇంటూరి నాగేశ్వరరావుకి మద్దతు పలకాలని స్థానికులను ఆమె కోరడం జరిగింది .చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలలో ఒక్కొక్క దాని గురించి పూర్తిగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పట్టణ మహిళా కమిటీ నాయకులు, రాష్ట్ర, పట్టణ కమిటీల అనుబంధ సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వచ్చేఎన్నికల్లో ఈ అరాచక వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి




**కనిగిరి :** సిపిఎస్ రద్దుచెయ్యాలని కోరుతూ కనిగిరితహసీల్దార్ కార్యాలయ ఆవరణలోలో ఏపిటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం నిరసకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహరెడ్డి పాల్గొని మద్దతుతెలిపారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ గురువులు దేవుడితో సమానమని వారినిపై పోరాడాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఉపాధ్యాయులు సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీయిచ్చారు.

## పోలియో నిర్మూలిద్దాం నిండు జీవితానికి రెండే చుక్కలు





**పెద్ద దోర్నాల :** మండలంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న సబ్ సెంటర్ నుండి డాక్టర్ ప్రశాంతి డాక్టర్ ఆగ్నిక్ సిహెచ్ఓ మంత్రు నాయక్ మరియు మలేరియా సూపర్వైజర్ కందులు ఇజ్రాయిల్ పిహెచ్ సి చింతల సూపర్వైజర్ కే సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోలియో నిర్మూలిద్దాం నిండు జీవితానికి రెండే చుక్కలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయిద్దాం పోలియోని పారద్రోలుదాం అంటూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం దోర్నాల బస్టాండ్ ప్రాంతం నందు మానవహారంగా ఏర్పాటై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 31 621 జనాభా మరియు 7,4 38 గృహ సముదాయాలు కలిగిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3,631 జీరో టు ఫైవ్ పిల్లలను గుర్తించడం జరిగిందని అదేవిధంగా 23 బూతులు ఏర్పాటు చేసి ఒక ట్రాన్సిస్టర్ పాయింట్ మరియు మొబైల్ వ్యాను ద్వారా పోలియో చుక్కలు వేయటానికి సిబ్బందిని నియమించటం జరిగిందని ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్ పిలు అంగన్వాడీ వర్కర్లు మరియు ఆయాలు అలాగే ఆశ వర్కర్లు, బూతులలో వారి వారి విధులు నిర్వహి స్తారని అలాగే రూట్ ఆఫీసర్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని ఆమె తెలియజేశారు. పోలియో నిర్మూలనకు సిబ్బంది మరియు ప్రజలు సహకరించాలని కోరారు అనంతరం హైస్కూల్లో సి హెచ్ ఓ మంత్ర నాయక్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పీహెచ్ సి వైద్యాధికా రులు మూడవ తారీకు జరగనున్న పోలియో కార్యక్రమాన్ని నిర్వహించుటకు బూతుల వారీగా వారి వారి విధులు నిర్వర్తించుటకు తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ మొదటి రోజే సాధ్యమైనంతవరకు 100 శాతం పోలియో చుక్కలను వేసే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు వివిఎం వాడకం మరియు ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయటంలో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు .

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు మగ్గం వర్క్ పై ఉచిత శిక్షణ :సంస్థ సెక్రెటరీ





**మార్కాపురం** పట్టణంలో రెడ్డి మహిళా కళాశాలలో డిగ్రీ చదు వుతున్న విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులలో భాగంగా మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మగ్గం వర్క్ సంబంధించి గత 30 రోజులుగా ఉచితంగా శిక్ష ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ సెక్రెటరీ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ముందుకు వెళుతుందని అన్నారు అందులో భాగంగా డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు కూడా మగ్గం వర్క్ పై శిక్షణ ఇస్తే బాగుంటుందని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని స్వీకరించమని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం 30 రోజులపాటు కొనసాగిందని ఇందులో 25 మంది పాల్గొన్నారని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మగ్గం వర్క్ శిక్షణ పూర్తి చేసుకుని ప్రశంస పత్రం అందుకున్న అనంతరం విద్యార్థినీలు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్లో మగ్గం వర్క్ కు మంచి డిమాండ్ ఉందని ఇలాంటి సందర్భంలో ఈ వర్క్ కు సంబంధించి ఉచి తంగా మాకు శిక్షణను అందించిన మానవతా సంస్థ సేవా సెక్రెటరీ వనజాక్షి కి వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బ్యూటీషియన్, స్టిచింగ్ కు సంబంధించి కూడా శిక్షణ ఇవ్వాలని కోరగా అందుకు స్పందించిన వనజాక్షి తప్పకుండా పరిశీలించి శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బూత్ ఇంచార్జిలు యాక్టీవ్ గా పని చేయాలి : టిడిపి ఇన్చార్జ్ ఉగ్ర







**కనిగిరి :** నియోజకవర్గంలోని ఆరు మండలాల బూత్ ఇంచార్జిలు మంచి యాక్టీవ్ గా పనిచెయ్యాలని టిడిపి అబ్యార్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఆయన పార్టీ కార్యకర్తలు, బూత్ ఇంచార్జిల సమావేశం నిర్వహించడం జరిగింది. యూనిట్, క్లస్టర్ ఇన్చార్జ్, గ్రామ, వార్డు, మండల పార్టీ అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని వారికి టిడిపి ఇన్చార్జి ఉగ్ర నరసింహారెడ్డి సూచించరు. ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ విజయం కోసం ఈ 50 రోజులు కష్టపడి పనిచేయాలని కోరారు. ఇప్పటి వరకు వెన్నంటి ఉండి పార్టీ కోసం కష్టపడిన మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు నాయకులకు కృతజ్ఞతలుతెలిపారు. ఈ ఈ సందర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టి సూపర్ సిక్స్ పథకాలను ప్రజల లోకి తీసుకు వెళ్ళటానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరడం జరిగింది. అంతేకాకుండా రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు ప్రతి ఒక్కరూ కృషిచేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని అదేవిధంగా కనిగిరిలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, తెలుగు మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వైసిపి ఇన్చార్జ్ ను కలిసిన మున్సిపల్ కమిషనర్



**అద్దంకి :** పట్టణంలో నూతన మున్సిపల్ కమిషనర్ గా ఎం సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన అనంతరం వైసిపి ఇన్చార్జ్ పాలెం చిన్న హనీమిరెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మున్సిపల్ కమిషనర్ ఎం సత్యనారాయణ కలిసి బొకే అందజేయడం జరిగింది. వీరి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ పట్టణ పార్టీ కౌన్సిలర్ వివిధ హెూదాలో ఉన్న వైయస్సార్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**అద్దంకి: :** కొరిసపాడు మండలం మేదరమెట్ల గ్రామానికి చెందిన కర్నాటి హనుమంతరావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి నందు చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో 3 లక్షల రూపాయలు నగదు మంజూరు అయ్యాయి. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆర్యవైశ్య సంఘ నాయకులు పేరకం ప్రసాద్ కు తాడేపల్లి లో రాజ్యసభ సభ్యులు వై.వి సుబ్బారెడ్డి అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి బాసటగా నిలుస్తుందని సుబ్బారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరుకు సహకరించిన వై.వి సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వై.వి భద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేరకం ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాబోలు సుబ్బారావు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తున్న కొత్తూరు టిడిపి నాయకులు







**కనిగిరి:** పట్టణంలోని కొత్తూరు ఏడవ వార్డు నందు టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు అచ్చాల రవి తమ్మినేని సురేంద్ర ఆధ్వర్యంలో కొత్తూరులో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి టిడిపి నాయకులు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా అచ్చాల రవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేలా ఉన్నాయని ఆయన అన్నారు. అంతేకాకుండా వైసిపి ప్రభుత్వం వచ్చాక వార్డు ఏమాత్రం అభివృద్ధి జరగలేదని ఆయన అన్నారు. అంతేకాకుండా సూపర్ సిక్స్ పథకాల్లో ఆడబిడ్డ ఇది పథకం కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 15000 రూపాయలు తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అయితే యువగళం నిధి క్రింద నిరుద్యోగులకు 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, అంతేకాకుండా దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని ప్రతి రైతుకి ఏడాదికి 20 వేల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని ఆయన ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికలలో టిడిపికి పట్టం కడితే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్లూరి కృష్ణారెడ్డి, అచ్చాల రవి ( బన్నీ) అచ్చాల బ్రహ్మశ్రీ రెడ్డి, ఉండేలా శ్రీనివాసులు రెడ్డి, తమ్మినేని శ్రీనివాసన్ రెడ్డి, భూమి రెడ్డి వెంకట రెడ్డి, అచ్చాల అశోక్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## వైసీపీ విజయానికి కృషి చేయాలి: జడ్పీటీసీ





**యర్రగొండపాలెం :** యర్రగొండపాలెం అతిథిగృహం లో గురువారం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన వైసీపీ ఎస్టీ నాయకులు సమావేశమయ్యారు. రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ విజయానికి కృషి చేయాలని తీర్మానించారు. ఈకార్యక్రమంలో పుల్లలచెరువు, దోర్నాల జెడ్పీటీసీ సభ్యులు వాగ్యానాయక్, లత చంద్రకాంత్ నాయక్, సర్పంచ్ లు బి. వెంకటేశ్వర్లు నాయక్, రామవత్ అరుణ బాయి పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం:** శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి ఆలయం లో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల గోడ పత్రికను గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు ఆవిష్కరించారు. గురువారం మార్కాపురం లోని ఆయన స్వగృహంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం దర్మకర్త డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, మార్కండేశ్వర దేవస్థానం చైర్మన్ వాలిచర్ల కేశవరావు, ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, దర్మకర్తలు, అర్చకులు తేజ శర్మ, ఆంజనేయ శర్మ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గీతమ్ రుక్మిణీ దేవి అరుండేల్ 120వ జయంతి







**పటాన్ చేరు** గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్హెచ్ఎస్)లో గురువారం ప్రముఖ పద్మవిభూషణ్ రుక్మిణీ దేవి అరుండేల్ 120వ జయంతి వేడుకలను నిర్వహించి, భరత నాట్యానికి ఆమె అందించిన అమూల్యమైన కృషికి హృదయపూర్వక నివాళులు అర్పించారు. తొలుత, భరతనాట్య ఆచార్యురాలు అక్షయ జనార్ధనన్, తోటి అధ్యాపకులు, పలువురు విద్యార్థులతో కలిసి రుక్మిణీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలరిప్పు, తిల్లానాలతో పాటు వివిధ ఆకర్షణీయ మైన భరతనాట్య వ్యక్తీకరణలతో కూడిన ప్రదర్శన ద్వారా ఆమె భరతనాట్య వారసత్వానికి నివాళులర్పించారు. గంటపాటు సాగిన ఈ నృత్య ప్రదర్శన సంప్రదాయాన్ని చైతన్యంతో పెనవేసుకుని, ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో మార్మోగింది. రుక్మిణీ దేవి జీవితం, భరత నాట్యానికి ఆమె చేసిన సేవల గురించి డాక్టర్ లలిత సింధూరి వివరించగా, బీఏ-సైకాలజీ, బీటెక్ (సీఎస్ఈ-ఎఐ అండ్ ఎంఎల్) విద్యార్థులు ఉమా శ్రీనిధి, మనస్వి బోడపాటి అక్షయ అభినయంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా రుక్మిణీ దేవిపై డాక్యుమెంటరీని కూడా ప్రదర్శించారు.

**మొక్కలు నాటి వినూత్న వీడ్కోలు**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లో చివరి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు తమ వీడ్కోలు దినోత్సవాన్ని ప్రాంగణంలో మొక్కలు నాటడం ద్వారా, వర్సిటీతో వారి బంధాన్ని శాశ్వతం చేసుకున్నారు. బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, బీబీఏ, బీకాం, ఫార్మసీ, బీఏ, ఎంఏ, బీఎస్సీ, ఎమ్మెస్సీ తదితర చివరి ఏడాది విద్యార్థులు తలకు ఒకటి చొప్పున మామిడి, జామ, అవకాడు, దానిమ్మ, నిమ్మ, రావి, వేప వంటి పలు పండ్ల, నీడనిచ్చే మొక్కలను నాటి, ఓ జీవితకాలం నిలిచి ఉండే ఈ మొక్కలు, గీతమ్ లో తమ సమయాన్ని శాశ్వతమైన జ్ఞాపకంగా మలుచుకున్నారు. అటు పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు ఇటు తాము చదువుకున్న విద్యా సంస్థతో శాశ్వత సంబం ధాన్ని ఏర్పరచుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఆ మొక్కలు బొగ్గుపులుసు వాయువును తగ్గించడమే కాక, భూ కోతను నిరోధించడానికి, నేలను స్థిరీకరించి, సహజ నీటి వడపోతను పెంపొందించడంలో సహకరిస్తాయని ఆయా విద్యార్థులు చెప్పారు. గీతం స్టూడెంట్ లెఫ్ట్ పర్యవేక్షణలో సాగిన ఈ కార్యక్రమంలో గీతం తోటపని సిబ్బంది సహకారంతో ఈ వీడ్కోలు వేడుక విజయవంతంగా ముగిసింది.

## సాగర్ లో జరగబోయే కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలవాలి ముత్తంగి తాజా మాజీ సర్పంచ్ ఉపేందర్





**పటాన్ చేరు**

గత రెండు నెలలుగా ముత్తంగి గ్రామపంచాయతీ పరిధిలో మ్యాట్ పై కబడి కోచింగ్ నిర్వహిస్తూ క్రీడాకారులకు అన్ని రకాలుగా సహకరిస్తూ నాగార్జునసాగర్ లో జరగబోయే సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలవాలని గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఉపేందర్ అన్నారు. సీనియర్ కబడ్డీ కోచ్ క్రీడాకారుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడాకారులకు అద్భుత నైపుణ్యం అందించారని సంగారెడ్డి జనరల్ సెక్రెటరీ అనంతరెడ్డి ఆధ్వర్యంలో గతంలో జూనియర్ క్రీడలో మూడో స్థానం సాధించారని అదే ఉత్సాహంతో సీనియర్లు కూడా మొదటి స్థానంలో ఉండాలని ఆశించారు. క్రీడలకు కావలసిన సామాగ్రి క్రీడా దుస్తులు, షూస్, బ్యాగ్ తదితర వస్తువులు అందిస్తూ వారికి అకామినేషన్ అందించినందుకు చాలా సంతోషంగా ఉందని ఇటు ముత్తంగి అటు సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా క్రీడాకారులను ప్రోత్సహించినందుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు గౌతమ్ ఎల్లయ్య సురేష్ రవీందర్ క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివంపేట భగలాముఖి శక్తిపీఠ ఆలయ మొదటి వార్షికోత్సవాలు



**శివ్వంపేట** తెలుగు రాష్ట్రాల్లోనే మొట్టమొదటిదైన మెదక్ జిల్లా శివంపేట భగలాముఖి శక్తిపీఠ ఆలయ మొదటి వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి,మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, వంటేరు ప్రతాపరెడ్డి పాల్గొని పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ బగళాముఖీ ఆలయం మొదటి వార్షికోత్సవాలు రెండు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడలేని విధంగా శ్రీ భగలాముఖి శక్తిపీఠం శివంపేట లో నిర్మాణం జరిగిందని తెలియజేశారు ఆలయ ప్రధానార్చకులు వెంకటేశ్వర శర్మ, ఈ మొదటి వారోత్సవాలకి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, వంటేరు ప్రతాపరెడ్డి, జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా, హైకోర్టు న్యాయవాది,జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ ప్రెసిడెంట్ రమణ గౌడ్,చంద్రగౌడ్,నర్సాపూర్ మునిసిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, ప్రణీత్ రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా**



**శివ్వంపేట**

మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్నటువంటి శ్రీ భగలాముఖి శక్తి పీఠా అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి దర్శనానికై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలును అందజేసిన భగలాముఖి శక్తిపీఠ అమ్మవారి ఉపాసకులు శాస్త్ర వెంకటేశ్వర శర్మ, శ్రీ భగలాముఖి ఆలయ ట్రస్ట్ సభ్యులు పబ్బ మహేష్ గుప్తా వారికి ఘన స్వాగతం పలికి శాలువతో సత్కరించడం జరిగింది.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలోఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ర్యాలీ

**వేములవాడ:** పబ్లిక్ ప్రదేశాల్లో మొబైల్ ను ఛార్జింగ్ చేయడం ద్వారా వ్యక్తిగత సమాచారం ఇతరులకు వెళ్లే అవకాశాలు ఉంటాయని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు.

గురువారం ఆర్థిక అక్షరాస్యతపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం అవగాహన ర్యాలీని సిరిసిల్ల పట్టణం డా.బి.ఆర్.అంబేడ్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి టి.ఎన్. మల్లికార్జున రావు తో కలిసి జిల్లా విద్యాధికారి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతను అలవర్చుకోవాలని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచన ప్రకారం ప్రతి సంవత్సరం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రస్తుతం డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని తమ యొక్క అకౌంట్ వివరాలను గాని ఓటీపీలను గాని ఎవరితోనూ పంచుకోవద్దని పబ్లిక్ ప్రదేశాల్లోని పబ్లిక్ బ్యాటరీ




చార్జెస్ ఉపయోగించరాదని తద్వారా తమ యొక్క వ్యక్తిగత వివరాలు సైబర్ నేరస్తులకు చేరుతాయని ఇలాంటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి హెచ్చరించారు. వివిధ పాఠశాలలు, కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి బ్యాంకు ఖాతాలను తెరిచి అందులో వారు పొదుపును చేసుకుని భవిష్యత్తులో వాళ్ల అవసరాలకు ఉపయోగపడే విధంగా ఆర్థిక అక్షరాస్యత పాటించాలని కోరారు. పొదుపు చేయడం విద్యార్థి దశ నుండే అలవాటు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీబీ రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్, యూబీఐ చీఫ్ మేనేజర్ ప్రేమ్ కుమార్, ఎంఈఓ రఘుపతి, డి హబ్ కో ఆర్డినేటర్ రోజా, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కే.పి.హెచ్.బి లో సదరన్ ట్రావెల్స్ కొత్త బ్రాంచ్



**హైదారాబాద్** సదరన్ ట్రావెల్స్ హైదరాబాద్ ప్రజల సౌకర్యఅర్థం అన్ని ప్రయాణ మరియు పర్యాటక అవసరాలకు అనుగుణంగా ఈ కొత్త బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగింది. దక్షిణ భారతదేశం నుండి వేలాది మంది ప్రయాణికులకు సదరన్ ట్రావెల్స్ విశ్వసనీయ ప్రయాణ భాగస్వామిగా నమ్మకం ఉంది. సదరన్ ట్రావెల్స్ ద్వారా యూరప్, దుబాయ్, థాయ్లాండ్రివియత్నాం, సింగపూర్, మలేషియా ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్ తో అనేక అంతర్జాతీయ ప్రయాణ అవసరాలను తీర్చుతోంది. చార్ధామ్, వారణాసి, వైష్ణో దేవి, గోవా, కేరళ, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం, డార్జిలింగ్ మరియు కాశ్మీర్ వంటి ప్రదేశాలతో దేశీయ పర్యాటకానికి కూడా సరైన ఎంపిక సదరన్ ట్రావెల్స్ 1500ం ట్రావెల్ప్యాకేజీలతో కస్టమర్ల అన్ని అవసరాలను దృష్టిలో ఉంచుకుని తయారు చేయబడింది. సదరన్ ట్రావెల్స్ వరంగల్, గుంటూరు, శ్రీకాకుళం, లలో కూడా కొత్త బ్రాంచ్ ప్రారంభించారు మరియు సదరన్ గ్రూప్ కంపెనీలు అత్యంత ప్రతిష్టాత్మకమైన "కాశీ విశ్వనాథ్ టెంపుల్ కారిడార్, వారణాసి లోపల ఉన్న హోటల్ "సదరన్ గ్రౌండ్ కాశీ వసతి సౌకర్యాన్ని కూడా ప్రారంభించారు. ఈ కారిడార్ను గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. కే.పి.హెచ్.బి లో ఈ కొత్త శాఖను ప్రారంభించడం మరియు మా అత్యుత్తమ సేవలను హైదరాబాద్ ప్రజలకు మరింత చేరువ చేయడం పట్ల మేము సంతోషిస్తు న్నాము ఈ కొత్త బ్రాంచ్ అత్యున్నత స్థాయి ప్రయాణ సేవలను అందించడంలో మరియు ప్రజలతో శాశ్వత సంబంధాలను ఏర్పరచడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది "అని సదరన్ ట్రావెల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి వెంకట ప్రవీణ్ కుమార్ తెలిపారు. సదరన్ ట్రావెల్ గత 5 దశాబ్దాల్లో 4 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలందించింది. కే.పి.హెచ్.బి లో ఈ కొత్త బ్రాంచ్ డొమెస్టిక్ మరియు ఇంటర్నేషనల్ హాలిడే ప్యాకేజీలు, ఫ్లైటెటికెట్ బుకింగ్లు, ప్రపంచవ్యాప్తంగా హోటల్ రిజర్వేషన్లు, వీసా సేవలు మరియు మరిన్నింటితో సహా విస్తృతమైన ప్రయాణ మరియు పర్యాటక సేవలను అందిస్తు ంది సదరన్ ట్రావెల్స్ కస్టమర్ సంతృప్తి మరియు అత్యుత్తమ సేవల పట్ల నిబద్ధత కొత్త బ్రాంచ్లో ఆఫర్లలో ప్రతిబింబిస్తుంది సదరన్ ట్రావెల్స్ దేశవ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన ప్రయాణ మరియు పర్యాటక సేవలను అందించే వారసత్వాన్ని కొనసాగించాలని లక్ష్యంగా పెట్టు కుంది. ప్రయాణ ఔత్సాహికులకు సేవలందించేందుకు మరియు వారి ప్రయాణ అనుభవాలను చిరస్మరణీయంగా మరియు అవాంతరాలు లేకుండా చేయడానికి సంస్థ. సదరన్ ట్రావెల్స్ 1970లో స్థాపించబడింది మరియు ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీలో ఉంది, భారతదేశం అంతటా శాఖలను కలిగి ఉంది. భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖచే గుర్తింపు పొందింది. మరియు భారత ప్రభుత్వం యొక్క పర్యాటక మంత్రిత్వ శాఖ నుండి "నేషనల్ టూరిజం అవార్డు" ఎనిమిది సార్లు గెలుచుకున్నందుకు గర్వంగా ఉంది మరియు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, నుండి మరెన్నో అవార్డులు.. అందుకున్న సంస్థ. దేశంలోని ఢిల్లీ, జైపూర్, వారణాసి %ు% విజయవాడలో హోటళ్లను కలిగి ఉంది.

# కోహ్లీ, రోహిత్ కూడా దేశవాళీ ఆడటం లేదుగా..

## వాళ్లిద్దరినే బలిచేస్తారా..? బీసీసీఐ తీరుపై మాజీ క్రికెటర్ ఆగ్రహం

టీమిండియా యువ క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌లు దేశవాళీలు ఆడలేదనే నెపంతో బీసీసీఐ వారి సెంట్రల్ కాంట్రాక్టులను రద్దు చేయ ఇడం భారత క్రికెట్‌లో చర్చనీ యాంశమైంది. ఈ ఇద్దరికీ రంజీలు ఆడాలని పదే పదే కోరి నా వాళ్లు మాత్రం ఆ ఆదేశాలను పెడ చెవిన పెట్టారు. ఫలితంగా బీసీసీఐ వారితో పాటు ఇలా చేసేవారికి గట్టిగానే సమాధానం చెప్పిం ఇది. అయితే బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయంపై భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. 1983లో వన్డే వరల్డ్ కప్ గెలుచుకున్న భారత జట్టులో సభ్యుడైన కృతి ఆజాద్ బీసీసీఐ తీరుపై మండిపడ్డాడు. అందరికీ ఒకేరకమైన నిబంధనలు ఉండాలని.. శ్రేయస్, ఇషాన్‌లను బలి పెట్ట ఇడం సరైంది కాదని అభిప్రాయపడ్డాడు. ఆజాద్ మాట్లాడుతూ'ఇది (అందరూ దేశవాళీలో ఆడాలని బీసీసీఐ తీసుకున్న నిర్ణయం) మంచి నిర్ణయమే. అందరూ రంజీ క్రికెట్




ఆడాలి. కానీ ఇప్పుడు వస్తున్న క్రికెటర్ల ప్రియారిటీ మారిపోతోంది. ఐపీఎల్ బాగానే ఉంది. అది ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తుంది. అక్కడి వరకు ఓకే. కానీ అసలైన క్రికెట్ అంటే ఐదు రోజుల క్రికెట్టే కదా. దేశవాళీలో ఆడటం క్రికెటర్లకు ఎంతో ఉపయోగకరం. మీరు ఎప్పుడైతే ఖాళీగా ఉంటారో అప్పుడు మీరు రోహిత్ శర్మ అయినా విరాట్ కోహ్లీ అయినా దేశవాళీలో ఆడాలి. వాళ్ల రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించాలి. దేశవాళీలు ఆడటం లేదనే నెపంతో ఇద్దరిని శిక్షించడం తగదు. అందరినీ ఒకే రకంగా చూడాలి అని అన్నాడు.ఇంటర్నేషనల్ స్టార్స్ అయ్యాక చాలామంది క్రికెటర్లు డొమెస్టిక్ క్రికెట్ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని ఆజాద్ ఆవేదన వ్యక్తం చేశాడు. కానీ ఇంగ్లండ్‌లో జరిగే కౌంటీ క్రికెట్‌లో మాత్రం ఇలా ఉండదని, అలాంటి విధానాన్ని భారత్‌లో కూడా తీసుకురావాలని ఆకాంక్షించాడు. 'కౌంటీ క్రికెట్ చూడండి. అక్కడ సుమారు 20కి పైగా కౌంటీ క్లబ్స్ ఉన్నాయి. మూడు, నాలుగు రోజుల మ్యాచ్‌లు అక్కడ వందల సంఖ్యలో జరుగుతాయి. టీ20 క్రికెట్ పట్ల మక్కువ ఉన్నా ఆటగాళ్లు కౌంటీలలో ఆడేందుకు మక్కువ చూపుతారు. అంతర్జాతీయ స్థాయిలో ఆడే ఆటగాళ్లు కూడా మ్యాచ్‌లు లేనప్పుడు కౌంటీలు ఆడతారు. కానీ మనకు మాత్రం అలా లేదు. అంతర్జాతీయ స్థాయిలో ఆడే క్రికెటర్లలో ఎంత మంది డొమెస్టిక్ క్రికెట్ ఆడుతున్నారు.

# బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టుల నుంచి ఉద్వాసన..

## అయ్యర్ ఇషాన్‌లు కోల్పోయేదేంటి..?

జాతీయ జట్టులోకి తిరిగి రావాలంటే దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని మొత్తుకున్నా వినకుండా ఇగోకు పోయిన భారత యువ క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌లు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆగ్రహానికి గురయ్యారు. గతేడాది బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టులు ఉన్న ఈ ఇద్దరూ ఇప్పుడు వాటిని కోల్పోయారు. ఒక్క సెంట్రల్ కాంట్రాక్టులు పోతే ఏముంది..? మ్యాచ్‌లలో ఆడొచ్చు కదా..? అనుకుంటే కుదరదు. సెంట్రల్ కాంట్రాక్టులు లేకుంటే అయ్యర్ కిషన్‌లు ఈ కింది వసతులు కోల్పోతారు.బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టులలో నాలుగు గ్రేడ్‌లు ఉంటాయన్న విషయం విదితమే. గ్రేడ్ ఏం, గ్రేడ్ ఏ, గ్రేడ్ బి, గ్రేడ్ సిలుగా ఉండే వీటిలో క్రికెటర్లకు వార్షిక వేతనం కింద గ్రేడ్ ఏం క్రికెటర్లకు రూ. 7 కోట్లు, గ్రేడ్ ఏ ఆటగాళ్లకు రూ. 5 కోట్లు, గ్రేడ్ బి ప్లేయర్లకు రూ. 3 కోట్లు దక్కనుండగా గ్రేడ్ సి ఉన్నవారికి కోటి రూపాయల వార్షిక వేతనం అందుతుంది. కాంట్రాక్టులు కోల్పోగానే ఇషాన్, అయ్యర్‌లు ఇవి ఆర్జించే అవకాశాన్ని కోల్పోయారు.డబ్బు విషయం పక్కనబెడితే క్రికెటర్లకు




గాయాలైనప్పుడు బీసీసీఐ.. వారిని వెంటనే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) లో చేర్పించి వారికి తగిన చికిత్స అందిస్తుంది. అంతేగాక అక్కడి వసతు లన్నింటినీ క్రికెటర్లు ఉచితంగానే వాడుకోవచ్చు. ఉదాహరణకు 14 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రిషభ్ పంత్.. చాలాకాలంగా ఎన్‌సీఏలోనే గడుపుతున్నాడు. అతడికి బీసీసీఐ కాంట్రాక్టు ఉండటంతోనే ఇది సాధ్యమైంది. అయితే కాంట్రాక్టు కోల్పోయిన ఇషాన్, అయ్యర్‌లు మాత్రం ఎన్‌సీఏలో డైరెక్ట్ ఎంట్రీ కుదరదు. వీళ్లు ఏదైనా గాయమైనా, రిహాబిటేషన్ కోసం వెళ్లాలన్నా వాళ్ల ప్రాతినిధ్యం వహించే స్టేట్ అసోసియేషన్ల నుంచి లేఖలు తీసుకుని వాటిని ఎన్‌సీఏకు అందిస్తే అప్పుడు అక్క ఓడ వసతులను పొందొచ్చు.అంతేగాక సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న క్రికెటర్లకు బీసీసీఐ ఇన్సురెన్స్‌తో పాటు మెడికల్ ఎక్స్‌పెన్సెస్‌ను కూడా భరిస్తోంది. పంత్ వైద్య ఖర్చులను బీసీసీఐ భరించింది. గతేడాది కేఎల్ రాహుల్ జర్మనీలో శస్త్ర చికిత్స చేయించుకున్నా, ఇటీవలే మహ్మద్ షమీ లండన్‌లో చికిత్స చేయించుకున్నా వాటిని ఆటగాళ్లు భరించాల్సిన అవసరం లేదు.

# ఎన్‌సీఏలో షమీ రిహాబిలిటేషన్..

## ఫిట్‌గా మారేంతవరకూ అక్కడే..!

భారత జట్టు స్టార్ పేసర్ మహమ్మద్ షమీ కాలి మడమ సర్జరీ నుంచి కోలుకుంటున్నాడు. ప్రస్తుతం లండన్‌లో ఉన్న ఈ స్పీడ్‌స్టర్ త్వరలోనే స్వదేశం రానున్నాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీషమీ రిహాబిలిటేషన్‌లో ఉండనున్నాడు. ఈ విషయాన్ని బీసీసీఐ గురువారం వెల్లడించింది.ఇంగ్లండ్‌తో ధర్మశాలలో మార్చి 7న జరిగే ఐదో టెస్టు కోసం స్క్వాడ్‌ను ప్రకటించింది. అనంతరం షమీ ఆరోగ్యంపై స్పందిస్తూ.. 'షమీకి ఫిబ్రవరి 26న కుడి మోకాలి సర్జరీ విజయవంతమైంది. అతడు వేగంగా కోలుకుంటున్నాడు. షమీ త్వరలోనే ఎన్‌సీఏలో రిహాబిలిటేషన్‌లో ఉంటాడు' అని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది.లండన్‌లో సర్జరీ చేయించుకున్న షమీవన్డే వరల్డ్ కప్ తర్వాత షమీ కాలి మడమ గాయంతో దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లకు దూరమయ్యాడు. ఇప్పుడు సర్జరీ చేయించుకున్న అతడు కోలుకునేందుకు రెండు మూడు నెలల పైనే పట్టొచ్చు. దాంతో, వచ్చే నెలలో మొదలయ్యే ఐపీఎల్ 17వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ షమీ సేవల్ని కోల్పోనుంది. అంతేకాదు జూన్ 1న ఆరంభం కానున్న టీ20 వరల్డ్ కప్‌లోపు షమీ ఫిట్‌నెస్ సాధిస్తాడా? లేదా? అనేది అనుమానమే.నిరుడు స్వదేశీ గడ్డపై జరిగిన వన్డే ప్రపంచకప్‌లో షమీ అద్భుతంగా రాణించాడు. మొత్తంగా 24 వికెట్లు తీసి



టీమిండియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. టైటిల్ పోరులోనూ షమీ మూడు వికెట్లు తీసినా.. ట్రావిస్ హెడ్ సూపర్ సెంచరీతో ఆసీస్‌ను గెలిపించాడు. అయితే.. 2023లో అత్యుత్తమంగా రాణించిన షమీని ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు వరించింది. రాష్ట్రపతి భవన్‌లో ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతడు ఈ అవార్డు స్వీకరించాడు.

# చైనాలో మరో విశ్వ సమరం..

## బీజింగ్‌లో ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్




234వ ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ సమావేశంలో బీజింగ్‌కు 2027లో జరుగబోయే ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ హక్కులు కట్టబెట్టాలని నిర్ణయిం చింది. 'ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ హక్కులు దక్కించుకున్నందుకు బీజింగ్‌కు అభినం దనలు. పుష్కర కాలం తర్వాత చైనాలో 15వ ఎడిషన్ పోటీలు జరుగనున్నాయి. నిరుడు వాండా డైమండ్ లీగ్ బ్రాడ్‌కాస్ట్‌ను చైనాలో 3,689 మిలియన్ల మంది చూశారు. గతంలో వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ పోటీలకు అతిథ్యమిచ్చిన నాలుగు దేశాలు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగినవే. ఇప్పుడు ఆ జాబితాలో చైనా చేరింది. ఇంతకుముందు అమె రికా, యూరోపియన్ యూనియన్, జపాన్‌లు ఈ పోటీలకు ఆతిథ్యమిచ్చాయి' అని వరల్డ్ అథ్లెటిక్స్ అధ్యక్షుడు సెబాస్టియన్ కొయె ఓ

ఆసియా దేశం చైనా మరో ప్రతిష్ఠాత్మక టోర్నీకి ఆతిథ్యమివ్వనుంది. నిరుడు 19వ ఆసియా క్రీడనిర్వహించిన చైనా తాజాగా వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ -2027 హక్కులను దక్కించుకుంది. ఈ విషయాన్ని గురువారం వరల్డ్ అథ్లెటిక్స కౌన్సిల్ వెల్లడించింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత సమ్మర్ ఒలింపిక్స్ 2008, వింటర్ గేమ్స్ 2022ను బీజింగ్ విజయవంతంగా నిర్వహించింది.దాంతో, గ్లాస్గోలో జరిగిన

ప్రకటనలో తెలిపాడు.మరో రెండు పోటీలకు..ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ కంటే ముందే చైనా మరో రెండు పోటీలకు ఆతిథ్యమిస్తోంది. నాన్జింగ్ నగరంలో వరల్డ్ ఇండోర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ ఈ ఏడాది ఏప్రిల్‌లో షాంఘై, గ్జియాబెన్ పట్టణాల్లో డైమండ్ లీగ్ టోర్నీలు జరుగనున్నాయి.

# ధర్మశాలలో 'సెంచరీ' కొట్టబోతున్న అశ్విన్..

## ఇంగ్లండ్ నుంచి అతడు కూడా..

టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ధర్మశాలలో అరుదైన ఘనత అందుకోబోతున్నాడు. మార్చి 07 నుంచి మొదలు కాబోయే ఈ టెస్టు అశ్విన్ కెరీర్‌లో వందో టెస్టు మ్యాచ్ కావడం విశేషం. రాం చీలో ముగిసిన టెస్టు అశ్విన్‌కు 99వది. ధర్మశాలలో వందో టెస్టు ఆడనున్న అశ్విన్ కంటే ముందు భారత్ నుంచి మరో 13 మం ది క్రికెటర్లు శతాధిక టెస్టులు ఆడారు. ఆ జాబి తా కింది విధంగా ఉంది.భారత్‌లో వంద టెస్టులు, ఆపై ఆడిన ఆటగాళ్లలో సచిన్ టెం డూల్కర్ అందరికంటే ముందున్నాడు. సచిన్.. 200 టెస్టులు ఆడాడు. ఆ తర్వాత స్థానంలో ప్రస్తుత టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్ ఉన్నాడు. ద్రావిడ్ తన సుదీర్ఘ కెరీర్‌లో 163



టెసులు ఆడాడు. ఈ జాబితాలో ద్రావిడ్ తర్వాత వీవీఎస్ లక్ష్మణ్ (134), అనిల్ కుంబ్లే (132), కపిల్ దేవ్ (131),సునీల్ గవాస్కర్ (125), దిలీప్ వెంగ్‌సర్కార్ (116), సౌరవ్ గంగూలీ (113), విరాట్ కోహ్లీ (113), ఇషాంత్ శర్మ (105), హర్భజన్ సింగ్ (103), ఛతేశ్వర్ పుజారా (103), వీరేంద్ర సెహ్వాగ్ (103)లు ఉన్నారు. 99 టెస్టులు ఆడి వంద టెస్టులు పూర్తిచేయని ఏకైక భారత క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్.2011లో భారత టెస్టు జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన అశ్విన్.. 99 టెస్టులలో 507 వికెట్లు పడగొట్టాడు. 116 వన్డేలు ఆడిన అతడు..
156 వికెట్లు తీయగా 65 టీ2 0లలో 72 వికెట్లు తీశాడు. టెస్టులలో ఇటీవలే 500 వికెట్ల ఘనతను చేరిన అశ్విన్.. ఒక జట్టు (ఇంగ్లండ్)పై వెయ్యి పరుగులు, వంద వికెట్లు తీసిన క్రికెటర్‌గానూ రికార్డు లకెక్కాడు.బెయిర్ స్టో కూడా..అశ్విన్‌తో పాటు ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జానీ బెయిర్ స్టో కూడా వందో టెస్టు ఆడనున్నాడు. 2012లో టెస్టు అరంగేట్రం చేసిన అశ్విన్.. ఇప్పటి వరకూ 99 టెస్టులలో 5,9 పరుగులు చేశాడు.

# రాహుల్ ఔట్.. బుమ్రా ఇన్..

## ధర్మశాల టెస్టుకు జట్టును ప్రకటించిన బీసీసీఐ

స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మిగిలిఉన్న ఐదో టెస్టుకు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. మార్చి 7 నుంచి ధర్మశాల వేదికగా మొదలుకాబోయే ఈ టెస్టులో ఆడతాడనుకున్న మిడిలార్డర్ బ్యాటర్ కేఎల్ రాహుల్.. తొడ కండరాల గాయంతో ఇబ్బందిపడుతుండటంతో బీసీసీఐ అతడిని ఈ టెస్టులో కూడా పరిగణనలోకి తీసుకోలేదు. నాలుగో టెస్టులో విశ్రాంతి తీసుకున్న స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా తిరిగి జట్టుతో చేరనున్నాడు.ఈ రెండు మార్పులతో పాటు నాలుగో టెస్టు వరకూ జట్టుతోనే ఉన్న వాషింగ్టన్ సుందర్‌ను బీసీసీఐ రిలీజ్ చేసింది. అతడు రంజీట్రోఫీలో భాగంగా మార్చి 2 నుంచి ముంబైతో జరుగబోయే సెమీస్ మ్యాచ్ కొరకు తమిళనాడుకు ఆడనున్నాడు. ఈ మూడు మార్పులు తప్ప భారత జట్టులో మార్పులేమీ లేవు. ఇదిలాఉండగా హైదరాబాద్ టెస్టులో ఆడి ఆ తర్వాత గాయంతో వెనుదిరిగిన కేఎల్ రాహుల్ త్వరలోనే లండన్ వెళ్లనున్నట్టు బీసీసీఐ ప్రకటనలో వెల్లడించింది.
ఐదో టెస్టుకు భారత జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రిత్ బుమ్రా




(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), కెఎస్ భరత్ (వికెట్ కీపర్), దేవదత్ పడిక్కల్, ఆర్. అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేష్ కుమార్, ఆకాశ్ దీప్.

# పాండ్యా బ్రదర్‌కు షాక్..

## లక్నో వైస్ కెప్టెన్‌గా విండీస్ చిచ్చరపిడుగు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ మరో నెల రోజుల్లో తెరలేవనుంది. దాంతో, అన్ని ఫ్రాంచైజీలు టైటిల్ వేట కోసం వ్యూహాలు పన్నుతున్నాయి. ఈ సమయంలో లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా( షాకిస్తూ.. వెస్టిండీస్ చిచ్చరపిడుగు నికోలస్ పూరన్ వైస్ కెప్టెన్‌గా నియమించింది.కెప్టెన్ కేఎల్ రాహుల్, పూరన్ కలిసి ఉన్న ఫొటోను గురువారం లక్నో మేనేజ్‌మెంట్ తమ ఎక్స్ పోస్ట్ చేసింది. అందులో ఈ స్టార్ ఆటగాళ్లు లక్నో జెర్సీతో పోజిచ్చారు. దానికి 'రాహుల్, పూరన్ .. ఈ సీజన్ ఎంతో ప్రత్యేకంగా ఉండనుంది' అంటూ క్యాప్షన్ రాసింది.ఐపీఎల్ 16వ సీజన్‌లో రాహుల్ ఫీల్డింగ్ చేస్తుండగా గాయపడి టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. దాంతో, వైస్ కెప్టెన్‌గా ఉన్న కృనాల్ పాండ్యా సారథిగా జట్టును నడిపించాడు. లక్నోను ఏకంగా ప్లే ఆఫ్స్‌కు తీసుకెళ్లాడు. కానీ, నాకౌట్ పోరులో ముంబై ఇండియన్స్ చేతిలో లక్నో చేజేతులా ఓటమి పాలైంది. మరోవైపు.. ఇంటర్నేషనల్ టీ20 లీగ్ పూరన్ కెప్టెన్‌గా నిరూపించుకున్నాడు. బ్యాటర్‌గా, సారథిగా రాణించి ఎంఐ ఎమిరేట్స్ తొలిసారి చాంపియన్‌గా నిలిపాడు. పూరన్, కృనాల్ పాండ్యా అందుకనే 17వ సీజన్‌లో లక్నో పూరన్‌కు వైస్ కెప్టెన్సీ అప్పగించింది. ఒకవేళ రాహుల్ తొలి షెడ్యూల్‌లో కొన్ని మ్యాచ్‌లకు దూరమైనా..




పూరన్ కెప్టెన్‌గా జట్టును నడిపించే చాన్స్ ఉంది. టీ20లీగ్స్‌లో పాపులర్ అయిన ఐపీఎల్ 16 సీజన్లుగా ఫ్యాన్స్‌ను అలరి స్తోంది. ఈసారి కూడా స్వదేశంలోనే ఈ మెగా టోర్నీ జరుగనుంది. మార్చి 22వ తేదీన ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. తొలి పోరులో డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి.

# పాటిదార్‌పై వేటు..

## టెస్టుల్లో పడిక్కల్ అరంగేట్రం ఫిక్స్!

ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత జట్టు ప్రయోగాలకు సిద్ధమవుతోంది. నామ మాత్రమైన ఐదో టెస్టులో అయినా ఆడతా దనుకున్న కేఎల్ రాహుల్‌ఇంకా ఫిట్‌నెస్ సాధించలేదు. దాంతో, అతడి స్థానంలో యు వ ఆటగాడు దేవ్‌దత్ పడిక్కల్ ఆడిం చాలని కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ భావిస్తున్నారు. వరుసగా మూడు టెస్టుల్లో విఫలమైన రజత్ పాటిదార్ స్థానంలో పడిక్కల్



జట్టులోకి వస్తాడని సమాచారం.అదే జరిగితే ఈ సిరీస్‌లో అరంగేట్రం చేసిన నాలుగో భారత ఆటగాడిగా పడిక్కల్ రికార్డు సృష్టిస్తాడు. రాంచీ టెస్టులో సర్ఫరాజ్ ఖాన్, రజత్ పాటిదార్, ధ్రువ్ జురెల్‌లు డెబ్యూ క్యాప్ అందుకున్న విషయం తెలిసిందే. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో కుర్రాళ్లు అదరగొడుతున్నారు.
అరేంగేట్రం కుర్రాడు ధ్రు వ్ జురెల్ రాంచీలో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు.రజత్ పాటిదార్, దేవ్‌దత్ పడి క్కల్ అయితే.. పాటిదార్ మాత్రం తేలిపోయాడు.

# ఆ భారత పేసర్ నాకు స్ఫూర్తి.. వరల్డ్ క్లాస్ బౌలర్ అతడే

ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్ 41 ఏండ్ల వయసులోనూ సత్తా చాటుతున్నాడు. భారత పర్యటన లో కుర్ర పేసర్లకు దీటుగా బౌలింగ్ చేస్తూ వికెట్లు పడగొడుతున్నాడు. లేటు వయసులోనూ ఫిట్‌నెస్ కాపాడుకుంటూ మైదానంలో మెరుపు ఫీల్డింగ్‌తో ఆకట్టుకుంటున్నాడు. 700ల క్లబ్‌లో చేరేందుకు రెండు వికెట్ల దూరంలో ఉన్న అండర్సన్ తాజాగా సంచలన విషయం చెప్పాడు. తనకు భారత




మాజీ పేసర్ జహీర్ ఖాన్ స్ఫూర్తి అని జిమ్మీ అన్నాడు.'బౌలర్లలో నాకు జహీర్ ఖాన్ స్ఫూర్తి. అతడి బౌలింగ్ వీడియోలను ఇప్పటికీ చూ స్తాను. అతడు రివర్స్ సింగ్ ఎలా చేస్తాడు? రనప్ పూర్తి చేసే సమయంలో అతడు బంతిని ఎలా దాచిపెడతాడు?
వంటివి బాగా గమ నిం చేవాడిని. జహీర్‌లా బౌలింగ్ చేయడం నే ర్చుకొని, భారత పర్యటనలో అచ్చం తనలా బౌలింగ్ చేసేవాడిని' అని అండర్సన్ వెల్లడించాడు.